కావలెను
మా వ్యవసాయకపరికరములు, కత్తులు మొదలైన సామానులకు ఆంధ్రజిల్లాలలో రేజంట్లుగా పనిచేయుటకు, వ్యాపారసంస్థలు, వర్తకులు కావలెను.
THE METAL INDUSTRIES, Ltd.
SHORANUR
(Malabar.)

ఆంధ్రపత్రిక.

రామ్ నారాయన్ బెనర్జీ అండ్ సన్
మీ ఆర్డర్లను నిర్వహించుటకు వేచి యున్నాము. షుగర్ కేన్ మిల్లు, కాస్టర్ ఆయిల్ ప్రెస్, రఫ్ కాస్టింగు, కంప్లీటు. పోతిలో స్పెషలిస్టులు.
సోల్ ప్రొప్రయిటరు:
Madan Mohan Banerjee,
Ram Narain Banerjee & Son.
P O Howrah, Bengal

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. FRIDAY. 20th July, 1945. No. 93. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

కేంద్రంలో ప్రజాప్రభుత్వంలేనిది రాష్ట్రాల్లో మంత్రివర్గాలు నిష్ప్రయోజనం

కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

కేంద్రంలో కార్యవర్గాన్ని తిరిగి ఏర్పరిస్తే కాంగ్రెస్ చేరుతుందా? ఆలోచించవచ్చునని మౌలానా అబుల్ కలాం ఆజాద్ జవాబు

కలకత్తా, జులై 19: 'వైస్రాయ్ కార్యవర్గం పునర్నిర్మాణమై, అందులో చేరవలసిందని కాంగ్రెస్‌వారికి 'ఆహ్వానం వస్తే అందుకు కాంగ్రెస్‌వారు ఆమోదిస్తారా? అన్న ప్రశ్నకు, ఆహ్వానం వచ్చిన తీరునుబట్టి ఆ విషయమై ఆలోచిస్తాము.' అని రాష్ట్రపతి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రత్యుత్తరం ఇచ్చారు.

ఇప్పటి కార్యవర్గం విస్తృతమయే పక్షంలో అందులో చేరడానికి అంగీకరిస్తారా అని అడగ్గా, మౌలానా ఆజాద్ 'చేరము'అని స్పష్టంగా చెప్పేశారు.

కేంద్రంలో ప్రజాప్రభుత్వం లేనిదే రాష్ట్రాలలో మంత్రివర్గాలను ఏర్పరచడంవల్ల ప్రయోజనం ఏమీ ఉండదు కనుక, ప్రస్తుతం 93-వ సెక్షన్ పరిపాలన అమలులో ఉన్న రాష్ట్రాలలో అధికారం స్వీకరించడానికి కాంగ్రెస్ సమ్మతించదనికూడా మౌలానా ఆజాద్ స్పష్టంగా చెప్పారు.

సరిహద్దురాష్ట్రం మంత్రివర్గం విషయమై కాంగ్రెసు నైఖరి ఏమిటి అని అడుగగా, అక్కడ మంత్రివర్గం ప్రత్యేక పరిస్థితులలో ఏర్పాటు ఐనదనీ, అప్పుడు కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు జైలులలో ఉన్నారనీ, ఫలితాలను బట్టిమాత్రే అప్పట్లో చేసినపని సబబుగానే ఉన్నట్లు తేలిందనీ మౌలానా ఆజాద్ అన్నారు.

దేశంలో ఎన్నికలు జరగాలా వద్దా అనే విషయంలో, 1935 ఇండియా చట్టం ప్రకారం ఎన్నికలు జరుపవలసినదని కాంగ్రెసు కోరదనీ, వైస్రాయి కనక ప్రస్తుత శాసనసభలను రద్దుచేసి, కొత్త ఎన్నికలు జరిపేటట్లయితే కాంగ్రెసు సహాయం నిరాకరించదనీ ఆజాదు అన్నారు.

మౌలానాఆజాద్ కనీసం రెండువారాలు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. అంచేత ఆజాద్ కొద్దిరోజులలో డార్జిలింగ్ వెళ్ళనున్నారు. అక్కడ్నుంచి తిరిగివచ్చిన తర్వాత, ఆజాద్ బెంగాల్‌ను ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికీ, జాతీయ ముస్లిములను సంఘటితీకరించేందుకూ పూనుకొంటారు.

సిట్టాంగ్ మలుపులో ఉభయసేనల సంసిద్ధత

చక్రబంధంనుండి తప్పించుకోటానికి శత్రుబలాల ప్రయత్నాలు

క్యాండి, జూలై 18: సిట్టాంగ్ మలుపులో పెద్దయుద్ధానికి గాను ఉభయపక్షాల వారు తమ బలాలను సమీకరించుచున్న కారణమున యుద్ధరంగం ప్రశాంతంగా నున్నది. ఆ ప్రశాంతత తుపానుకుపూర్వం ఉండేటటువంటి ప్రశాంతతను బోలినదని ఏ. పి. ఐ. విలేఖరి వర్ణిస్తున్నాడు.

సిట్టానది మలుపులో జపానుబలాలు బాగా సమృద్ధిగానున్నప్పటికీ యుద్ధం చేయటానికి వారు వెనుదీస్తున్నట్లు తోచుచున్నది. ఈ సేనలు చాలావరకు పెగూయోమాస్‌నుండి తప్పించుకొని వచ్చిన వగుటచేత వానికి తగినంత సస్యములుగాని, కావలసిన ఆయుధ సామగ్రిగాని విశేషంగానున్నట్లు లేదు. ఆ కారణంచేత అవి యుద్ధానికి గడంగుటకు బహుశా యిచ్ఛగించకున్నవని యెంచబడుచున్నది. సిట్టాంగ్ తూర్పు గట్టునుండి అక్కడి బలాలకు పడవలద్వారా ప్రస్తుతం సస్యములు చేరుచునేయున్నవి.

ఒకవైపు పెద్ద యుద్ధానికి సన్నాహాలు జరుగుతూఉండగా చిన్న చిన్న శత్రుదళాలు మాండలే రంగూను శ్రేణివద్ద మిత్రసేనల ఉచ్చునుండి రహస్యంగా తప్పించుకో పోవటానికి ప్రయత్నాలు చేస్తూనేయున్నారు. పిగూయోమాస్ ప్రాంతాన చిక్కుకొనియున్న సుమారు 6000 శత్రుసైన్యం ఒకేమారు తప్పించుకొని పోవటానికి కావలసినంత బలమును సమీకరించుకొని యుండని యెంచబడుచున్నది.

హెనో తూర్పున మిత్రబలాలు కొద్ది కొద్దిగా పుకోయిమందుయున్నవి. మాల్చి రోడులో సంఘర్షణలు జరిగినట్లు వార్తలు లేవు. (ఆ. ప్రె)

చైనాసేనల విజయము

చంకింగు, జూలై 18. హునాన్-క్వాంగ్సీ రైలుమార్గ సమీపమున్న క్వీలినుకు చైనాసేనలు సమీపించినవి. క్వీలినుకు వైరృతిగా 32 మైళ్లలోనున్న యూంగ్ఫా నగర పార్శ్వములకున్నూ చైనాసేనలు చేరినవి.

పశ్చిమనుంచివచ్చే చైనాసేనలు క్వీలినుకు 12½ మైళ్లలోనే ఉన్నవి. క్వీలినుకు సమీపంలో 11 మైళ్ల దూరంలో ఒక చోట 300 లేదా 400 మంది జపాను పైలకులను చైనాసేనలు నిర్మూలించాయి.

సిమ్లాలో రెండవదఫా రాజప్రతినిధిని సందర్శింప వెళుతూఉన్న గాంధిజీ

జపాన్ రాజధాని నగరంమీద 500 మిత్రవిమానాల దాడి

షాంఖై పారిశ్రామిక కేంద్రముల నిర్మూలనం

లండన్, జులై 18: 500 నౌకావాహక విమానాలు యీదినం టోకియో ప్రాంతంమీద దాడిచేశాయని జపాన్ వార్తాసంఘం తెలుపుచున్నది.

ఇటీవల 8 రోజులలో జపానుమీద గీలిత్రో అయిదుసార్లు దాడులు జరిగాయి.

కైషూపై బాంబులు

300 అమెరికన్ బాంబర్లు పోరాటవిమానాలు ఒకినావానుంచి బయల్దేరి జపాను దక్షిణదీవి మైన కైష్యూను బాంబుచేశాయని జనరలు మెకార్థరు కార్యాలయప్రకటన తెలిపింది.

పరావక్‌లో ఆస్ట్రేలియన్ మెట్టసేనలు వారికి 30 మైళ్ల దూరంలో గల మారుడి అను స్థలాన్ని ఎట్టి ప్రతిఘటనను ఎదుర్కొనకుండా పట్టుకున్నాయి.

బోర్నియో ఆగ్నేయంలో కోస్తా ప్రాంతమునగల నదుల ప్రదేశంపై ఆస్ట్రేలియనులు తమ పట్టును విస్తరించుకొంటున్నారు.

హితాచి ముట్టడి

హితాచి ప్రాంతం మీద మిత్రబలాలు గావించిన ముట్టడి టోకియోకు 55 మైళ్లు దక్షిణానగల మిటో అనే స్థలం వరకు విస్తరించెనని జపాన్ వార్తా సంఘం ప్రకటించెను. సుమారు 60 అమెరికన్ విమానాలు నిన్నటి రోజున షాంఖై పారిశ్రామిక ప్రదేశం మీద దాడి గావించినవనియు చైనా సివిలియనులు చాలా మంది నష్టమైనారనియు ఆ వార్తా సంఘం యీ దినం తెలిపెను. రాయిటరు.

ఈజిప్టు-రష్యా వ్యాపారం

కైరో, జూలై 18. ఈజిప్టుకు రష్యాకు మధ్య వ్యాపారం తిరిగి సాగుట కొరకై యీజిప్టు రష్యా వర్తక ఒడంబడిక వ్రాసికోబడినదని నేడు యీజిప్టు ప్రధాని సెనెటుసభలో నెల్లడించాడు. అట్టి వ్యాపారమునకు అమలులో నున్న ప్రతిబంధకములను తొలగిస్తూ యీఒడంబడిక వ్రాసికోబడినది.

స్టాలిన్‌ద్వారా జపాన్ సంధిసూచన

వార్తనిజంకాదట

వాషింగటను, జూలై 18. జనరలిస్మో స్టాలిన్ పోట్స్‌డామ్‌లో జరిగే త్రైనాయక సభికునవస్తూ జపాను సంధిసూచనను తనతో తెచ్చినని వ్యాపించినవదంతి నిరాధారమైనదని అమెరికా ప్రభుత్వోద్యోగి ఒకడు నేడు తెలిపెను. అమెరికా పత్రికలలో పెద్దశీర్షికలతో ప్రచురణమైన యీ వార్తను సంబంధించిన ప్రశ్నలకు ఆతడు పైరీతిగా బదులుచెప్పాడు.

జపానుభయం

పోట్ స్టామ్‌లో జరుగుచున్న అగ్రరాజ్య నాయకత్రయసభ పర్యవసానం విషయమై జపానువారు దినులుపడుచున్న సంగతి జపాన్ పత్రికలద్వారా యీవేళ వెల్లడి అయినది. త్రైనాయకసభ నిర్ణయాలు జపాను యుద్ధ విషయమునకు ప్రత్యక్ష సంబంధం కలిగియుండునని "ఆసాహి" పత్రిక జ్యూరిక్ విలేఖరి తెలిపినట్లు జపాన్ వార్తాసంఘం ప్రకటించినది. జపాను యుద్ధానికి సంబంధించే నిర్ణయాలు ఒక జాయింటు ప్రకటనలో వెల్లడికాగలవనియు తద్వారా జపాను దండయాత్రకు దోహదం ఏర్పడగలదనియు ఆ విలేఖరి తెలిపాడు. జనరలిస్మో స్టాలిన్ ప్రత్యక్ష వ్యవహారదృష్టితో మాట్లాడే రాజకీయవేత్త కావడంచేత రష్యాసుహృద్భావం పొందటానికి డా॥ సూంగ్ యే పరతులకు ఒప్పుకొన్నాడనే సంగతి ముఖ్యమని 'యొమ్యూరిహోరి' అనేపత్రిక వ్రాసింది.

అమెరికా, రష్యా, చైనాలమధ్య సంబంధాలు చిక్కగా నుండుటవల్ల నాయకత్రయసభయే వాని వ్యవహారాలు పరిష్కరించగలుగును.

జపాను నడిగడ్డపై యిపుడు ముట్టడులు జరుపుచున్న మిత్రనావల చర్యలు దండయాత్రకు ఉపక్రమణికకాదని టోకియో పత్రికలు ఊహించినట్లు జపాన్ వార్తాసంఘం తెలిపింది

నేషనల్ ప్లానింగ్ కమిటీని పునరుద్ధరించుటకు ప్రయత్నం

సంఘ సభ్యులకు పండిట్ నెహ్రూ జాబులు

రావల్పిండిలో ఘనమైన స్వాగతం

లాహోరు, జూలై 18: అమెరికా సంయుక్తరాష్ట్రములలోని చాలామంది అమెరికనుప్రముఖులు అక్కడనున్న నెహ్రూగారి సోదరియగు విజయలక్ష్మి పండిట్‌గారిద్వారా జవహరిలాలునెహ్రూగారికి తంతివార్తలు పంపించారు. అమెరికాకు రావలసినదని ఆహ్వానించారు. నెహ్రూగారు అమెరికాకు ఎప్పుడు వెళ్లెదరని ప్రశ్నింపగా, వారి కార్యదర్శియగు ఉపాధ్యాయగారు అస్సోసియేటెడ్ ప్రతినిధితో మాట్లాడుచు నెహ్రూగారికి ఇండియాలోనే అనేకవ్యవహారాల సంబంధమైనపని చేతిలోనుండా ఉన్నదన్నారు.

జవహరిలాలు నెహ్రూగారు నేషనలు ప్లానింగుకమిటీకి అధ్యక్షులుగా 1938 సం.లో కాంగ్రెసుసభచే నియమింపబడిరి. ఈ నేషనలు ప్లానింగుకమిటీలో జాతీయ ఆర్థికాభివృద్ధిప్రణాళికా నిర్ణయ సంఘములో చాలామంది శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ప్రముఖులు చేరియున్నారు. ఈ కమిటీ సభ్యులతో తిరిగి వ్యవహారసంబంధములను నెహ్రూగారు కల్పించుకొని సదరు కమిటీ చేయవలసిన పనినిగూర్చి ఆలోచిస్తున్నారు. ఈ కమిటీని త్వరలోనే సమావేశపరుస్తారు.

రావల్పిండిలో నెహ్రూఉపన్యాసం

దేశనాయకులు జైళ్లలో ఉన్నకాలమంతా గత మూడు సంవత్సరములలోను సంతలు లేకుండా రాజకీయోద్యమము లన్నియు స్తంభించినవి. కాని, యీ జడత్వము తొలగిపోయి నిర్మాణ కార్యక్రమరూపమైన రాజకీయోద్యమము ఇక సాగించాలి అని రావల్పిండిలో పండిత నెహ్రూగారు ఉపన్యసిస్తూ అన్నారు. సిమ్లాసభ ఫలప్రదమై యుండిన యెడల, భారతదేశ విమోచనకు చాలాదూరం కుంటుంజ వేయుటకు సాధ్యమయ్యేది. కొత్త కార్యకలాపమునకు కొలదిమాసములలోనే సన్నాహములు పూర్తి కాగలవు. ఈసంవత్సరంలో ప్రపంచమంతటను చాలా విద్దూరమైన విషయములు జరుగనున్నవి, అని నెహ్రూగారు తమ ఉపన్యాసంలో అన్నారు.

రావల్పిండిలో నేడుదయం నెహ్రూగారు రైలు దిగగానే సరిహద్దురాష్ట్ర ప్రధాని యగు డా॥ ఖాన్‌సాహెబుగారును మియాన్ ఇఫ్తికారుఉద్దీనుగారును హాజరై నెహ్రూగారికి స్వాగతమొసంగిరి. ప్లాటుఫారంమీదికి పోవుటకు 100 మందికి మాత్రమే టికెట్లు యివ్వబడెను. కాని జనులు ఏరోవిధంగా ప్లాటుఫారంమీదకు త్రోసికొనివెళ్లిరి.

నెహ్రూగారు బస్సు అవనాసిరాంగారింటికి మోటారులో వెళ్లారు. అక్కడ నెహ్రూగారి దర్శనంకోసం తెల్లవారుజామునుండియు జనసమూహం కాచుకొనియున్నది. ఆ జనసమూహం ఎదుట నెహ్రూగారు అరగంట ఉపన్యసించారు. పంజాబురాష్ట్ర కాంగ్రెసు ప్రెసిడెంటగు ఇఫ్తికారుద్దీను గారితో కలిసి నెహ్రూగారు శ్రీనగరు వెళ్లారు.

సన్నీహ్యాంకు మూర్తివద్దకు త్రోవలో అనేకచోట్లను నెహ్రూకు స్వాగతమొసంగుటకు ఏర్పాట్లు చేయబడెను.

మహాసముద్రాలమీదికి పోయే మార్గాలకోసం రష్యన్ల ఒత్తిడి

నాయకత్రయ సమావేశంలో ప్రాధాన్యం వహించవచ్చునని ఊహలు

తమదేశ భవిష్యత్తు విషయమై జరుగనున్న నిర్ణయాలనుగురించి జర్మన్ల బావాలు

వాషింగ్టన్, జులై 18: రష్యన్లు చాలాకాలంగా తమకు మహాసముద్రాల మీదికి పోయే మార్గాలు కావాలని కోరుతున్నారనీ, ప్రస్తుతం జరుగుచున్న నాయకత్రయ సమావేశంలో ఈ విషయం ప్రాధాన్యం వహించవచ్చుననీ వాషింగ్టనులోని రాజకీయ వర్గాలలో ఒక అభిప్రాయం ఉన్నట్లు అమెరికా అసోసియేటెడ్‌ప్రెస్ విలేఖరి వ్రాశాడు.

రష్యనులు నల్లసముద్రం మీది నుంచి మధ్యధరా సముద్రం మీదికి పోవడానికి డార్డెనెల్స్ జలసంధి దారి ఏర్పరుస్తుందనీ, ఈ జలసంధి పరిపాలన ఏర్పాట్లు తమకు ఎక్కువ అనుకూలంగా ఉండాలని రష్యనులు పట్టుపడతారనీ కూడా అనుకొంటున్నారు.

ఈ సమస్య బ్రిటన్ రష్యాల మధ్య సంఘర్షణకు కారణం కావచ్చు. ఏమంటే మధ్యధరా సముద్రం మీది నుండి హిందూ మహాసముద్రం మీదికి గానీ, అట్లాంటిక్ మహాసముద్రం మీదికి గానీ పోవడానికి గల మార్గాలు, జిబ్రాల్టరూ, సూయెజూ, బ్రిటన్ పెత్తనముక్రింద ఉంటున్నాయి.

ఉత్తరాన ఈ స్థితి ఈ యుద్ధంవల్ల చాలా మార్పు చెందింది. బాల్టిక్ సముద్రములో పూర్వం బ్రిటన్ మంచి వ్యాపారం జరుపుకొంటూండేది. ఇప్పుడు ఆసముద్రంకోస్తా చాలాభాగం రష్యన్ల చేతుల్లో ఉంది. అంతేకాక, జర్మనీ స్వీడన్లు మధ్యనున్న డెన్మార్కు వారి బారన్ హామ్‌మీదీ ఇప్పుడు పూర్తిగా రష్యన్ల వశంలో ఉంది. ఐనా, బాల్టిక్‌సముద్రంనుంచీ, ఉత్తరసముద్రంనుంచీ బయటికి పోవడానికున్న మార్గాలు డెన్మార్కు, స్వీడన్ల పెత్తనంకింద ఉన్నాయి.

ఇదేవిధంగా పోర్టుఆర్థర్ పైపెత్తనం విషయమూ, ఉత్తరపసిఫిక్‌లోని జపాన్ వారి దీవులవిషయమూకూడా చర్చకు రావచ్చు. తమ చేతిలోఉన్న సఖాలిన్ దక్షిణభాగమైన కరాఫుటో తమకు కావాలని రష్యన్లు కోరవచ్చు.

యుద్ధానంతరం ఈ సమస్య వస్తుందని రాజకీయ వర్గాలు చాలాకాలంకిందటనే ఊహించారు.

సంప్రతింపులు

లండన్, జూలై 18: పోట్స్‌డామ్‌లో నాయకత్రయం జరుపుచున్న సంభాషణలు క్రమంగా అసలుపనికి దిగుచున్నవి. మూడుదేశాల ప్రతినిధులూ తరచుకలుసుకొని సంప్రతింపులుసాగిస్తున్నారు.

నిన్నను జనరలిస్మో స్టాలిన్‌కు ఉపాహార ఆతిథ్యం ఇచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ఇద్దాళ తానే బ్రిటిష్ ప్రధాని చర్చిల్ నేడుల్లి ఆయన ఆతిథ్యం పొందాడు. ట్రూమన్‌తో ఆయన అంగరక్షకులూ, కార్యదర్శికూడా చర్చిలు విడిదికి వెళ్లారు. చర్చిలూ, ఆయన కూతురు మేరీ ట్రూమన్ ప్రభృతులకు సముచిత గౌరవాలతో స్వాగతంఇచ్చారు.

తర్వాత చర్చిలూ ట్రూమనూ కాసేపు ఇష్టాగోష్ఠి చేసుకొని, ఉపాహారాలకు లేచారు. తదనంతరం మళ్లీ సంప్రతింపులు సాగించారు. ఎంతసేపు సంప్రతించుకొన్నారో తెలియదు. సంప్రతింపుల సందర్భంలో ఇంకెవ్వరూ లేరు.

ఈడెన్, బైరన్స్

చర్చిల్ విడిదిలో ఈ సంప్రతింపులు జరుగుతున్నసమయంలోనే ఈడెన్ విడిదిలో అమెరికా రాజ్యాంగ కార్యదర్శి బైరన్స్, ఈడెన్లు సంప్రతింపుకొంటూ ఉన్నారు.

తర్వాత ట్రూమనూ, చర్చిలూ విదేశాంగ కార్యదర్శులతో కొన్ని నిముషాల సేపు సంప్రతించారు.

మధ్యాహ్నం ట్రూమనూ, బైరన్సూ జనరలిస్మో స్టాలిన్‌ను కలుసుకొనబోతున్నారు. ఏమి మాట్లాడుతారో తెలియదు.

జపాన్ వేదన

పోట్స్‌డామ్ సమావేశంవిషయంలో జపాన్ చాలా వేదన కనపరుస్తోంది. ఒక పత్రిక ఇట్లా వ్రాసింది: ప్రస్తుతం జరుగుచున్న నాయకత్రయ సమావేశంలో జపానుకు సంబంధించిన నిర్ణయాలు చాలా జరిగేసూచనలు బహుళంగా కనపడుతున్నాయి. జనరలిస్మో స్టాలిన్ మంచి వాస్తవికపరిజ్ఞానంగల రాజకీయ వేత్త. రష్యాతో సమాధానం కుదుర్చుకొనే నిమిత్తం చైనాప్రభుత్వం ఏ మిరాయితీలు ఇచ్చిందో అన్నప్రశ్న సహజంగా వస్తుంది.

సోవియట్‌పత్రిక వ్యాఖ్య

సోవియట్‌పత్రిక 'రెడ్‌స్టార్', అంతాఫాసిస్టుశక్తులపై సాధించిన విజయం ఫలితంగా యూరప్‌లో సంభవించిన మార్పులయెడల మాపే వాస్తవికదృష్టికూడా, పరస్పర సహకార, సద్భావాలమీద ఆధారపడుతుందని వ్రాసింది.

ఈ సమావేశంవారు మహోన్నతాశయాలు మూడు దేశాల అన్యోన్యంవల్లనే సాధ్యమౌతాయి.

సైనికశిక్షణ ఆవశ్యకత

ప్రకాశంపంతులుగారి ఉపన్యాసం

బెజవాడ, జూలై 18: నిన్న సాయంత్రము మద్రాసునుంచి గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్ బండిలో శ్రీ టంగుటూరు ప్రకాశము పంతులుగారు బెజవాడ చేరినారు. వారికి రైలుస్టేషన్‌లో బ్రహ్మాండమయిన స్వాగతము చెప్పినారు. పుష్కర సమయము అయినందువల్ల రైలుస్టేషన్ ప్రవేశానికి అనేకవిధ నిషేధములు ఉన్నప్పటికిన్నీ రైలువే అధికారులున్నూ పోలీసువారున్నూ ఆదరముతో స్టేషన్ ప్లాటుఫారంమీదికి అనేకమంది వాలంటీర్లను పెద్దలనూ రానివ్వడానికి ఆదరముతో అంగీకరించినారు.

ప్రకాశం పంతులుగారు రైలుబండిలో నుంచి దిగగానే శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు పుష్పమాలను పంతులుగారికి వేసినారు. శ్రీ మాగంటి బాపినీడుగారు మరుపిల్ల చిట్టిగారు మంతెన వెంకటరాజు గణపతిరావు పాత్రుడు-డాక్టరు టి. వి. యస్. చలపతిరావు పిడికిట రామకోటయ్య, మల్లెల శ్రీరామమూర్తి మొదలయిన కాంగ్రెసు నాయకులున్నూ వేలకొద్ది జనము వచ్చినారు. వేలకొద్ది జనులు జోహారులు ఇచ్చినారు. పంతులుగారిని మేళతాళాలతో ఊరేగిస్తూ ప్రదర్శన ప్రదేశానికి తీసుకొని పోయినారు. ఆ ప్రదర్శన ప్రదేశములో ప్రకాశంపంతులుగారి ఉపన్యాసము వినడానికి అయిదు వేల మంది జనము - స్త్రీలూ - పురుషులూ హాజరు అయినారు. మరుపిల్ల చిట్టిగారున్నూ డాక్టరు శ్రీ తెన్నేటి వేంకటశేషాచలపతిరావుగారున్నూ చేసిన ఏర్పాటులవల్ల ప్రదర్శనము చాలా శోభాయమానము అయింది.

ప్రకాశముపంతులుగారు వేదిక మీదికి రాగానే వివిధ కాంగ్రెసు సంఘాలవారున్నూ ఆయన్ను పుష్పమాలా లంకృతులనుగా చేసినారు.

శ్రీ సీతారామశాస్త్రిగారు జాతీయ జండాను ఎత్తినారు. శ్రీ కె. సి. కుమారప్పగారు అధ్యక్షత వహించినారు.

ఆల్ ఇండియా స్టూడెంట్సు కాంగ్రెసు జాయంటు కార్యదర్శి యస్. వి. యస్. ప్రసాదరావుగారు యావద్భారత విద్యార్థి కాంగ్రెసు తరఫునయున్నూ ఆంధ్రదేశ విద్యార్థి కాంగ్రెసు తరఫునయున్నూ ఆహ్వాన పత్రమును సమర్పించినారు.

విద్యార్థులను ఉద్దేశించి శ్రీ ప్రకాశం పంతులుగారు ఈబిధముగా ప్రసంగించినారు.

"విద్యార్థి కాంగ్రెసుకు సదహారు వేల మంది సభ్యులు ఉన్నట్లుగా తెలుసుకొని

(6 వ పేజీ చూడుడు)

సంతాన ప్రదాయిని
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే
వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.
ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.
ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

నోటీసు

గుంటూరుజిల్లా ఒంగోలు తాల్కూకా

ఉప్పుగుండూరు గ్రామకాపరస్తురాలు వేమూరి రామమూర్తిగారిధార్య నీలమ్మగారు లేటు తన భర్తవల్ల జీవనాంశముగానివ్వబడిన స్థిరచరరూపకమగు ఆస్తిని పరాధీనముచేయుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. ఆమెచేయు పరాధీనములుకాని. ఆస్తిమీద రుణములుకాని చెల్లకూడవని నరదు నీలమ్మగారి చూచుగారైన వేమూరి వీరభద్రయ్యగారికి దాహిర్రుడను, లేటు రామమూర్తిగారికి మేనల్లుడను, యీఆస్తికి వారసుడనగు నేను యిందుమూలమున తెలియజేయుచున్నాను. ఇట్లు,

భాగవతుల వెంకటేశ్వర్లు,
పందిళ్లపల్లి (via) వేటపాలెం, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

మదరాసు, ఆర్డినెన్సు క్లోతింగ్ ఫ్యాక్టరీలో అప్పుడప్పుడు నిలవబడియుండు దిగువ తెలిపిన వేస్టు స్టోరులు దఫాలవారీగా 1-8-45 తేదినుండి ఆరు మాసములవరకు తీసుకొనిపోవుటకు ఇండియా గవర్నమెంటు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ డిస్పోజల్సు, టెండర్లను కోరుచున్నారు. (1) పాత తుక్కుగోనెలు, (2) తారు వేసిన పాత గోనెలు, (3) వాటర్ ప్రూఫు పాత గోనెలు, (4) పాత చాపల తుక్కు, (5) లైన్ కాటన్ తునకలు. రు 2/- లు నగదు చెల్లించిగాని పోస్టల్ ఆర్డరు పంపిగాని దిగువ సంతకము చేసిన వారినుండి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండర్లను సీలు చేసి, కవర్లపైన "వేస్టు స్టోరులకు" టెండరు అని వ్రాసి పంపవలెను. టెండరు ముగింపు దినము 31-7-45. అవి 15-8-45 వరకు అంగీకారముకొరకు వుంచుకొనబడును.

కంట్రోలర్ ఆఫ్ సప్లయిస్ (డిస్పోజల్సు)
సౌత్ ఇండియా సర్కిలు, మద్రాసు.

న్యూ యేషియాటిక్
యిన్సూరెన్సు కం॥ లి॥

చేర్మన్: బి.ఎం. బిర్లాగారు

పశ్చిమకృష్ణా, నెల్లూరుజిల్లాలకు అలవెన్సు, కమిషన్ పద్ధతిమీద ఆర్గనైజర్లు కావలెను.

వివరములకు:
తోలేటి రామారావు,
బి.ఎస్.సి. బ్రాంచి మేనేజరు,
గాంధినగర్, బెజవాడ.

కారుమేఘములు

బయలు ప్రదేశమున చురచురమని మండు టెండలు కాయుచున్నపుడు, ఆకాశమున కారుమేఘము లెపుడు క్రమ్ముకొనునా యని ప్రతివారు ఆతురతతో నిరీక్షించుచుందురు.

ఒకరు కష్టదశలోనుండి విమోచనమునకు ఆశలేనప్పుడు గూడ, "కారుమేఘములు" అనుమాట ప్రయోగింపబడును. అటువంటి కారుమేఘములలో ప్రకృతి దాక్షిణ్యమువలన 'ఆశారేఖ' యేర్పడినపుడు, అది బాధితజనానీకమునకు విమోచన మార్గముగా గోచరించును.

ప్రపంచములోని కారుమేఘము లలము కొన్నవారు స్త్రీలు, పురుషులు, యువకులు, వృద్ధులు, అసంఖ్యాకముగా వున్నారు. వారు బలహీనత, అకాలవృద్ధాప్యము, శరీర మానసిక దౌర్బల్యము, రక్తహీనత, కృశించుట, స్త్రీపురుష సంబంధమైన తదితర వ్యాధులకు లోనయినవారు. వారు అంధకారమున మునిగి దారి తెన్నుకానక యున్నారు. ఎందువల్ల నగా, ఏ నుంగు గాని, చికిత్సగాని వారికి ప్రయోజనకారి కాలేదు.

"రత్నప్రభ" అద్భుతమైన బలప్రవర్ధకాసవము. తిరిగి ఆరోగ్యము గూర్చుటలో అమోఘమైనది. అందరికీ గ్యారంటీగా పని చేయును. జీవితకాలము హెచ్చించును. తిరిగి యౌవన జాతుర్ధ్యమును గూర్చును. నూతనమైన ఆనందము నిర్దుష్టమైన ఆరోగ్యము, వజ్రకాయము నొసగార్చును. 'నిరాశ' అను కారుమేఘములనుండి బయటపడుటకు 'ఆశారేఖ' యినట గలదు. ఆలస్యింపక, "రత్నప్రభ" పూర్తి మోతాదు సేవించి అంధకారములో నుండి ఆనందమయమైన ఆరోగ్యము, సౌభాగ్యము, దీర్ఘాయువు అను నలుదెసలలోకి బారబడు భాగ్యశాలి మీరైనానే వున్నది.

పస్తారి, ఎంప్రోదయ, ఫింగోకపూర్, లేక్ ప్రమాణములో లోహము, తగరము మొదలైన అరుదైన అమూల్యము అగు ద్రవ్యముల అత్యద్భుత సమ్మేళనము.

21 రోజుల మోతాదు రు 5-4-0
(పోస్టేజి 11 అణాలు వేగు)

SEWAK AUSHADHALAYA
No. 13, MAHOLI (Sitapur)



గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆషాఢ శు॥ ఏకాదశి
1945 సం॥ జూలై 20 శుక్రవారం
శు॥ ఏకా తె 6-12 అనూ తె 6-33 వ ఉ 8-41 మొ 10-26 కు.

శు॥ ద్వాదశి జూలై 21 శనివారం
శ॥ ద్వా పూర్తి ద్వ్యష్టమ వర్జ్యం ప 12-31 మొ 2-14 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ శు॥ ఏకాదశి
శుక్రవారము

పరపతి సౌకర్యాలు

"సహకారపరపతి సంఘములు ప్రధానముగా రైతుల క్షేమమును ఆలోచించవలెను" అని మద్రాసు రాష్ట్రసహకార సంఘముల రిజిస్ట్రార్ సత్యనాధన్‌గారు కాకినాడ సహకారకేంద్రబాంకురజతోత్సవములు ప్రారంభించుతూ గావించిన హెచ్చరిక సమయోచితముగా నున్నదనుటకు సందేహములేదు. సత్యనాధన్‌గారన్నట్లు యుద్ధము వచ్చిన తరువాత పంటలధర పెరిగినదనీ, రైతాంగము ఆర్థికస్థితి మెరుగ్గా ఉన్నదనీ, కనుక వారికి ఎట్టి ఆర్థిక సహాయము వర్తమానములో అవసరములేదనీ భావించువారు లేకపోలేదు. ప్రభుత్వ ఉన్నతాధికారులు సైతము ఇదే భావములో ఉన్నారు. ఈ అభిప్రాయము ఎంత నిర్హేతుకమో మే మిదివరలో అనేక పర్యాయములు సహేతుకముగ విమర్శించియున్నాము. "ఇప్పటికినీ రైతాంగములో హెచ్చుభాగము చవుకవడ్డీ మీద డబ్బు కావలసిన పరిస్థితులలో ఉన్నారు." అన్న సత్యనాధన్‌గారి ప్రకటన- మా వాదమునే బలపరచుచున్నది.

భారతగ్రామ ఆర్థికవ్యవస్థ గత రెండు శతాబ్దములలో ఎన్నడూ సంతృప్తికరముగ లేదు. భారత వాణిజ్యసంఘములతరఫున రైతుల ఋణస్థితిని పరిశీలించిన ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్త అభయంకర్‌గారు గ్రామ్య ఆర్థికపద్ధతి చాలా అసంతృప్తికరంగా ఉందనీ, శాస్త్రబద్ధమైన, అభివృద్ధికరమైన ఆర్థిక విధానము- భారత గ్రామాలకు సంబంధించినంతవరకు -లేనేలేదని తెలిపియున్నారు.

గత దశాబ్దారంభములో, గ్రామ్య ఆర్థికవిధానమే సంతృప్తికరముగా ఉండిన, రైతాంగము ధరల తగ్గుదలవల్ల అంత ప్రమాదకరమైన దెబ్బతిని ఉండెడిది కాదు. వ్యవసాయాభివృద్ధికి ప్రబల ప్రతిబంధకమైన భూస్వామ్యపద్ధతి విస్తరించిపోయినది. ఆ రోజులలో సహకార పరపతి సంఘములు రైతులకు ఏవిధముగానూ సహాయపడలేకపోయినవి. కొన్ని సందర్భములలో రైతు కుటుంబముల విచ్ఛిత్తుకు కూడా కారణమైనవి. అప్పులు పెట్టిన ఇతర షాహుకారులతోబాటు పరపతి సంఘములున్నూ సంకుచితముగానే ప్రవర్తించి తమ బాకీలను రాబట్టుకొనుటకు ప్రయత్నించినవి. కొన్ని సంఘములు అప్పుపెట్టిన డబ్బు తిరిగి రానందున దివాలా తీసిన మాట సాస్తవమే కాని, అందువల్ల బాగుపడిన రైతులు ఎన్నదగినంతగా ఉండరు.

ఆదినుంచి మన దేశములో ఇతర పరిశ్రమలకు దొరికినంత సులభముగా, చవుకగా, వ్యవసాయ పరిశ్రమకు డబ్బు దొరుకుట లేదు. ఇప్పటికినీ కొన్ని పరపతి సంఘములు నూటికి ఎనిమిది రూపాయిలవరకూ వడ్డీ పుచ్చుకొనుచున్నట్లు సత్యనాధన్ గారే తమ ప్రసంగములో తెలిపియున్నారు.. పారిశ్రామికులు ఇతర బ్యాంకులనుండి నూటికి 3 రూపాయిలు మొదలు అయిదు రూపాయిలకు లోపునే మూలధనమును పొంద కలుగుతూ ఉండగా రైతులకు అర్ధరూపాయి వడ్డీ మీరైనా మూలధనము దొరుకుటలేదు. హెచ్చు వడ్డీ భారము రైతు నెత్తిన పడకుండా చేయాలన్న సత్యనాధన్ గారి హితవును బ్యాంకులు ఎంతవరకు పాటించునో చూడవలసియున్నది. ప్రజావసరములకు తగినట్టుగ సహకార బ్యాంకులు పనిచేయవలసి ఉన్నదని ఉత్సవములకు అధ్యక్షత వహించిన రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షులు రామలింగం చెట్టిగారునూ వక్కాణించినారు. ఇవి కేవల మరణ్యరోదనములు కాకుండు గాక!

పంట హామీలేక, శాస్త్రపద్ధతులపై వ్యవసాయము సాగించి ఎక్కువ ఫలితములను పొందుటకు సాధనసంపత్తిలేక వెనుకబడి ఉన్న భారత రైతాంగము శాంతికాలమున తలెత్తుకు తిరగవలెనన్న పరపతి సౌకర్యములు విరివిగా నుండవలెను. రాయల్ ఎగ్రికల్చరల్ కమీషన్ వారున్నూ, బాంకింగ్ విచారణ కమిటీ వారున్నూ రైతుల ఋణము విషయమై గావించిన సిఫార్సులు పూర్తిగా అమలుజరుగనే లేదు. రిజర్వుబ్యాంకున్ను తన విధిని నిర్వర్తించలేదు.

గత ఫిబ్రవరిలో జరిగిన మదరాసు భూమితనఖా బ్యాంకుల 15 వ వార్షికసభ కధ్యక్షతవహించిన రత్నసభాపతి మొదలియార్‌గారు "కేంద్రబ్యాంకుస్థితి పూర్వం కంటె పదిలముగా వున్నది. తక్కువ వడ్డీకి అప్పులివ్వగల స్థితిలో బాంకు ఉన్నది కనుకనూ బాంకు పుచ్చుకునే రేటుకంటె తక్కువ రేటుకే బయటరైతులకు అప్పు పుడుతున్నది కనుకనూ బ్యాంకు వడ్డీరేటులో నూటికి వకవంతయినా తగ్గించవలెను." అని ప్రభుత్వమును కోరియున్నారు. అందుకు అడ్వయిజరు స్ట్రాతీగారు అంగీకరించి యుండలేదు.

వీటివలన వ్యవసాయదారుల ప్రయోజనం నిమిత్తం ఏర్పాటు అయిన సహకార పరపతి సంఘములు గాసీ, భూమితనఖా బాంకులు గాని రైతులకే విధంగాను ఉపయోగపడడం లేదనీ స్పష్టమగుచున్నది. యుద్ధం పూర్తిగా ముగిసి శాంతి పరిస్థితులు ఏర్పడిన అనంతరం ఆర్థిక మాంద్యం రైతు లోకమును నిర్వస్త్రుల చేయ నవకాశము లేకపోలేదు. అట్టి విషమ పరిస్థితి ఏర్పడకుండా చేయుటకు బాంకులు బాగా ఉపయోగపడ గలవు. సత్యనాధన్‌గారు తమ ప్రసంగం ముగిస్తూ గావించిన హెచ్చరికను గుర్తించి సహకారులు వ్యవసాయదారుల అభివృద్ధికితోడ్పడెదరా? తమ అజమాయిషీకింద వుండే సహకార సంస్థలు ఆ విధముగా పనిచేయునట్లు సత్యనాధన్ గారున్నూ, రామలింగం చెట్టిగారున్నూ అవసరమైన చర్య తీసుకొనెదరా? సహకార సంఘములు తమ లక్ష్యములకు ఆశయములకు భిన్నంగా ప్రవర్తించిన అట్టి ప్రవర్తనకు రిజిస్ట్రార్‌గారున్నూ బాధ్యత వహించవలసి వుంటుంది గదా!

ఒరిస్సా కాంగ్రెసు ఎసెంబ్లీపార్టిసమావేశం

డుడుమాప్రాజెక్టు తీర్మానము

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కటక్, జూలై 17: మూడుసంవత్సరాలు అయిపోయిన తరువాత కాంగ్రెసు ఎసెంబ్లిపార్టి సమావేశము అయింది. కాంగ్రెసు పార్టిని బలయుతము చేయడానికై ఈ సమావేశము జరిగింది. సిమ్లా సమావేశము జయప్రదము అయి ఉన్నట్లయితే కాంగ్రెసుమంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు ఆరంభించి ఉండేవారు. అట్లా జరగలేదు. కాంగ్రెసును బలయుతము చేయవలెనని తీర్మానించినారు.

డుడుమా హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము విషయము చర్చించినారు. ఈ మధ్య మద్రాసు ప్రభుత్వమువారు డుడుమా ఏ రాష్ట్రములో ఉంది నిర్ణయించడానికి ఇంటర్‌నేషనల్ ఆఫీసరును పంపించినట్లు ఆయన విషయము అంతా విచారణచేసి డుడుమా జలపాతము మద్రాసు రాష్ట్రములో దేనని ప్రకటించిన పటినుంచి యిక్కడ ఆందోళనము ఆరంభము అయింది.

మాచిఖుండ్ నది ఒరిస్సా రాష్ట్రములోది అనిన్నీ డుడుమా జలపాతమున్నూ ఒరిస్సా రాష్ట్రము సరిహద్దులలోనే ఉన్నదనిన్నీ మద్రాసు ప్రభుత్వమువారు తమ యిష్టానుసారం ఆఫీసరు నిర్ణయమే సరిఅయినదని పట్టుబట్టేట్లయితే భవిష్యత్తులో మద్రాసు ఒరిస్సారాష్ట్రాల ఏర్పడే కాంగ్రెసు మంత్రివర్గాలవారు ఒరిస్సా మద్రాసు సరిహద్దులు నిర్ణయించవలసి ఉంటుందనిన్నీ తీర్మానించినారు.

అన్ని రాష్ట్రాలలో లాగానే ఈ రాష్ట్రములోనూ కమ్యునిష్టుల సమస్య కాంగ్రెసువారిని బాధిస్తూ ఉంది. 1944 వ సంవత్సరములో కాంగ్రెసు వాదులయిన మోహన్‌దాసు - ప్రభుదాస్ - అనంతకిన్ కమ్యునిష్టు కార్యదర్శికి యుద్ధకార్యక్రమానికి సహకారము చేస్తామని ఉత్తరము వ్రాసినారు. వారి మీద శిక్షణ చర్యను జరప దలచుకొనేసరికి ఇద్దరు క్షమాపణ కోరి ఇకముందు కాంగ్రెసు సిద్ధాంతాలకు అనుగుణముగా నడుచుకొంటామని తెలియజేసినారు. అయితే ఈ రాష్ట్రములో కాంగ్రెసువారు మంత్రివర్గాలు ఏర్పాటుచేయవలెననే తీర్మానము పెట్టడానికి వర్కింగ్ కమిటీవారికి నోటీసు యిచ్చినారు. ఈ విషయము ఆగస్టు 5 వ తేది సమావేశములో చర్చించడానికి వాయిదా వేసినారు.

మాజీ ప్రధానమంత్రి విశ్వనాధదాసు పార్టీ వాయకుడుగా ఉండవలెనని అందరూ అభిప్రాయపడుతున్నారు. 1942 సంవత్సరములో ఎలెక్షన్ పిటిషన్‌నుంచి ఆయనకు కలిగిన చిక్కులను తొలగించవలసిందని తీర్మానముచేసినారు. సమావేశము ముగించబోతూ ఉండగా డాక్టరు అతుల్‌బిహారీ ఆచార్య తన్ను తిరిగి పార్టీలో చేర్చుకోమంటూ దరఖాస్తుతో వచ్చినాడు. 1941 వ సంవత్సరములో కాంగ్రెసుపార్టీలోనుంచి గోదావరీశ మిశ్రతో సహా లేచిపోయినవీడుగురిలో ఈయనఒకడు. అప్పుడు వీరు పర్లాకిమిడి మహారాజాగారి నాయకత్వముతో నేమనలిస్టుపార్టిని లేవదీసి కొయలిషన్ మంత్రివర్గములో చేరినాడు. ఈయన దరఖాస్తునున్నూ వచ్చే సమావేశములో చర్చించడానికి వాయిదా వేసినారు.

యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమము విషయములో ప్రస్తుత ప్రభుత్వం వారి పద్ధతులను సంతోషించినందువల్ల ఒరిస్సారాష్ట్రములో ఏయే సదుపాయాల వల్ల ఏయే అవకాశాలవల్ల ఒరిస్సాను అభివృద్ధి చేయడానికి వీలయ్యేదీ విచారించి ఒక నివేదికను తయారుచేయడానికి ఈకింది పెద్దలతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేసినారు. ఉపసంఘసభ్యులపేర్లు హరికృష్ణ మెహతాబ్, విశ్వనాధదాసు, జగన్నాథదాసు, ముకుందప్రసాద్ దాసు, నిత్యానంద కానుంగో, పార్టీవారి దృష్టిలో సోవియెట్ రష్యా సంచార్య ప్రణాళిక దశవర్ష ప్రణాళిక ఉన్నట్లు తోస్తున్నవి.

మౌలానా అజ్జాద్ కలకత్తాలో స్వాగతము

కలకత్తా, జులై 18: కాంగ్రెసు మహాసభాధ్యక్షులగు మౌలానా అబుల్ కలమ్ అజాద్‌గారు నేడు ఢిల్లీ మెయిలులో యిచ్చటికి చేరినప్పుడు ప్రజలు వారికి బ్రహ్మాండమైన స్వాగతమొసంగిరి. రైలు రెండుగంటలు ఆలస్యంగా వచ్చెను. ఐనప్పటికి నిర్ణీత సమయమునకు చాల కాలము పూర్వమే అసంఖ్యాకులుగా చేరియున్న జనసమూహము రైలు వచ్చువరకు ఆ కాంగ్రెసు మహాసభాధ్యక్షుని ఆహ్వానించిరి. పర్వతారోగ్యాశ్రమమునకు యెప్పుడు బయలుదేరి వెళ్లనది తానింకను నిర్ణయించు కొనలేదని మౌలానా అజాద్‌గారు అసోసియేటెడ్ ప్రెస్ వారితో చెప్పారు. రెండురోజులు తాము కలకత్తాలో విశ్రాంతి పైకొందురని చెప్పారు

'మొదటిస్వాతంత్ర్యం'

రాజకీయములలో సహనభావ మవసరము

ఢిల్లీలో మహారాష్ట్ర నాయకుల ఉద్బోధము

న్యూఢిల్లీ, జులై 18:

ఢిల్లీ మహారాష్ట్ర క్లబ్బువారు నేడు బొంబాయి మాజీప్రధాని బి. జి. ఖేరు, శ్రీ శంకరరావుదేవు శ్రీ వి. ఎన్. గోర్హే (మిత్రరాజ్యాల లో కోద్ధరణ సంఘపు ద్యోగి) గారలకు సత్కారము గావించిరి. ఈ సభలో పైని పేర్కొనబడిన ముగ్గురు నాయకులు ఉపన్యసించుచు మొదట స్వాతంత్ర్యము అవసరమనిన్నీ, రాజకీయములలో సహనభావము అవసరమనిన్నీ చెప్పిరి. సభకు ఇండియాప్రభుత్వకామన్ వెల్త్ సంబంధముల శాఖాధ్యక్షుడు డా॥ఎన్ బి. ఖరేగారు అధ్యక్షతవహించిరి. సుప్రసిద్ధ సాంఘికసేవకుడు శ్రీ అమృతలాల్ ఠక్కరుగారు గూడ సభ నలంకరించి యుండిరి.

డా॥ ఖరేగారు అతిథుల నాహ్వానించుచు దేవుగారును, ఖేరుగారును పూర్వము తన సహచరులని, 8 సంవత్సరములక్రిందట తాను విడిపోయెనని, తన విధానమునకు, కాంగ్రెసువారి ప్రస్తుత విధానమునకు ఎక్కువ భేదము లేనందుకు తాను సంతసించుచుండెనని, అందరి ఆశయము స్వాతంత్ర్యమని చెప్పిరి.

అమెరికా పౌరుడను గొట్టెగారు మాటలాడుచు, 25 సంవత్సరముల అనంతరము తాను ఈ దేశమునకు వచ్చెనని అమెరికను పౌరుడైనప్పటికి భారతవిజ్ఞాన సంపదకు తాను వారసుడని, పూర్వము తాను తిలక్ అనుచరుడని చెప్పిరి. భారతదేశమునకునిర్మాణాత్మకమగు నాయకత్వము కావలెనని, స్వతంత్ర దృక్పథమును భారతీయులు అలవరుచుకొనవలెనని అమెరికాకు భారతదేశమునకు సన్నిహిత సంబంధ ముండవలెనని చెప్పిరి.

శ్రీ శంకరరావుదేవుగారు మాట్లాడుచు రాజకీయములలో సహనభావము వుండవలెనని నొక్కిచెప్పిరి. రాజకీయములు సాంఘికసంబంధములకు అడ్డురాగూడదనిరి. మహారాష్ట్రములో కాంగ్రెస్‌వాదులు హిందూ సభవారు యెన్నడు కలియకపోయిరనిన్నీ, ఇదిసంఘాభివృద్ధికి తోడ్పడదని చెప్పిరి. కాంగ్రెస్ నాయకత్వము నిర్మాణాత్మకమగు నాయకత్వమని సిమ్లాసభ ఋజువుచేయుచుండెననిరి. స్వాతంత్ర్యసిద్ధికి భారతదేశము పరులపై ఆధారపడరాదని, భారతీయుల స్వాతంత్ర్యము గాని, బాని సత్వము గాని భారత ప్రజల బలముపై ఆధారపడు ననిన్నీ వారనిరి.

శ్రీ బి. జి. ఖేరుగారు మాట్లాడుచు కాంగ్రెస్‌వారు నిర్వచించిన స్వాతంత్ర్యము అందరికి స్వాతంత్ర్యము చేకూర్చునని న్నీ, స్వాతంత్ర్య సిద్ధికి మహాత్ముని అహింస ఒక్కటే సాధనమనిన్నీ చెప్పిరి. స్వాతంత్ర్యము విషయమై కభురులు చెప్పువారందరు, దాని సిద్ధికి యేదో కొంత పనిచేసిన యెడల అనతికాలములో భారతదేశము స్వతంత్ర దేశమగునని ఖేర్‌గారనిరి.

(అ. ప్రె.)

వేవెల్‌కు సైతం తీవ్ర ఆశాభంగం!

మిస్ స్టార్క్ అభిప్రాయం

(గ్లోబ్ ఏజెన్సీ)

న్యూఢిల్లీ, జూలై 14: మిస్ స్టార్క్ ప్రసిద్ధ బ్రిటిషు రచయిత్రి ప్రాచ్యవ్యవహారాలను బాగా అవగతం చేసుకున్న వ్యక్తి; బాగా ఉపన్యసించగలదు.

సిమ్లా సంభాషణలు జరుగుచున్నప్పుడు ఈమె వైస్రాయి దంపతులకు అతిథిగా వున్నది.

లార్డు వేవెల్ సిమ్లాసభ వైఫల్యాన్ని గురించి ప్రకటన చేయకపూర్వమే ఈమె విమానంలో ఇటలీకి బయలుదేరి వెళ్లింది.

సిమ్లా సమావేశ వైఫల్యానికి లార్డ్ వేవెల్‌కు అత్యంత ఆశాభంగం కలిగించినట్లు ఈమె ప్రయాణమై వెళ్లకపూర్వం గ్లోబ్ విలేఖరికి తెలియజేసింది.

అ. భా. కాం. సంఘసభ బొంబాయిలో

కాన్పూర్, జులై 17: రాబోవు అ. భా. కా. సంఘసభ బొంబాయిలో జరుగునని తాను ఆశించుచున్నట్లు ఈ మీదుగా కలకత్తా వెళ్లిన కాంగ్రెసు మహాసభాధ్యక్షులు మౌలానా అజాద్ గారు స్టేషన్‌లో తన్ను కలిసికొన్న కాంగ్రెస్‌వాదులతో చెప్పిరి. సభ కాన్పూరులో జరుగవలెనని కాన్పూర్ వారు పంపిన ఆహ్వానము వర్కింగ్ కమిటీ యెదుట నుంచబడెననిన్నీ, కాని బొంబాయిలో యెక్కువ సౌకర్యము లుండుటచేత సభ బొంబాయిలో జరుగుట యెక్కువ యుక్తమని తాను స్వయంగా తలచెననిన్నీ మౌలానా అజాద్‌గారు చెప్పిరి.

(అ. ప్రె.)

నియమనిగ్రహములతో ప్రవర్తింపుడు

జనసమూహమునకు మహాత్ముని సలహా

సేవాగ్రాం, జులై 18: 'మన జనసమూహములు అహింసద్వారా స్వరాజ్యమును సాధించు యోధులైనయెడల సాధారణ సైనికులకంటె యెక్కువ క్రమశిక్షణమును ప్రదర్శింపవలెను.' అని చెప్పుచు గాంధిమహాత్ముడు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు: కాల్కాకునుండి వార్ధాకు నేనొక దొంగవలె ప్రయాణముచేయవలసివచ్చుట నాకు చాలా అయిష్టముగా వుండెను. 'నేనీ విధంగా ప్రయాణముచేయవలసి వచ్చెనను విషయమును తెలిసికొనుట ప్రజలకుగూడ యిష్టంగా వుండదు. అధికారుల సౌజన్యము వల్లనే నేనీ విధంగా చేయుట సాధ్యమయ్యెను. ఊపిరి సలుపనీయని ప్రజల అనురాగ ప్రదర్శనమును నేనెందుకు తప్పించుకొనవలసి వచ్చెను? బొంబాయినుండి కాల్కాకు ఫ్రాంటియర్ మెయిలులో నేను ప్రయాణముచేసినప్పుడు ప్రజలు వెట్టిగా ప్రదర్శనములు గావించిరి. దైవవశమున ప్రమాదములు లేకుండబోయెను. నాతో రైలుపెట్టెలో నున్నవారు చాల కష్టపడవలసివచ్చెను. రెండురాత్రులు కంటికి కూరుకులేకుండ వుండవలసివచ్చెను.

జనసమూహముల గోలకు, త్రొక్కిడికి ఒంటరిగా నేను తట్టుకొనగలిగియుండెడివాడనుకాను. నే నిట్టి ప్రదర్శనముల నెదుర్కొనుట కిది మొదటిసారికాదు. ఇతర నాయకులుగూడ యిట్టికష్టమును అనుభవింపవలసి వచ్చునను విషయముగూడ నే నెరుగనికాదు. కాని పెద్దవాడనైన కొలది యిట్టి ప్రదర్శనములనెదుర్కొనుట దార్ఢ్యము తగ్గుచున్నది. నా చెవులు యింత శబ్దమును సహింపజాలవు. ఇట్టి ప్రదర్శనల మధ్య నేను ఏమియు చేయజాలను. హరిజన నిధికి వసూళ్లుచేయజాలను. నాకు చాల ఆపేదన కలిగించు విషయ మేమనగా, ఈ వెట్టి ఉత్సాహము స్వరాజ్యమునకు ఉపక్రమణిక కాదు; అహింసా తత్వమునకు చిహ్నము గూడ కాదు.

నాయకులను ఆహ్వానించుటకు జనసమూహములు రావలసినదే. కాని వారు శాంతముగా నుండవలెను. మర్యాదగా ప్రవర్తింపవలెను. సంపూర్ణమగు క్రమశిక్షణము ప్రదర్శింపవలెను. నడచుచున్నను, విశ్రమించుచున్నను నిశ్శబ్దముగా నుండు సాధారణ సైనికులకు, వేనకు వేలుగా నేను చూచియున్నాను. మన జనసమూహములు అహింస అను ఆయుధముతో పోరాడు స్వరాజ్య యోధులైన యెడల సాధారణ సైనికుల కంటె యెక్కువ క్రమశిక్షణమును ప్రదర్శింపవలెను. నా కాల్కా - వార్ధా రైలు ప్రయాణము నుండి శాంతిదళ నాయకులు నీతినేర్చుకొని, స్టేషనలలోను, యితర స్థలములలోను ప్రదర్శనములు శాంతముగా జరుగునట్లు చూచెదరా? ఒక్క నా విషయమున మాత్రమే గాక నాయకులందరి విషయమునను, అన్ని పరిస్థితులలోను ప్రదర్శనములు అత్యంత శాంతముగా నుండునట్లు వారు చూచెదరా?

సేవాగ్రాంలో ఈ రోజు మహాత్ముడు ప్రశాంతంగా గడిపెను. మహాదేవదేశాయి కుటీరములో ఆయన ఒకగంట నూలు వడికెను. సిమ్లాసభ విషయమై మహాత్ముడు త్వరలో ప్రకటనచేయు అవకాశము లేదని మహాత్ముని సన్నిహితవర్గములలో విచారింపగా తెలిసెనని. (అ. ప్రె.)

సేవాగ్రాంలో మహాత్మునికి స్వాగతము

వార్ధాగాంధీ, జులై 18: నేటి మధ్యాహ్నము గాంధిమహాత్ముడు సపరివారంగా స్పెషలు ట్రెయినులో సేవాగ్రాం లెవెల్ క్రాసింగుకు చేరెను. నాగపూరు రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ మాజీ అధ్యక్షుడును, తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి, మహిళాశ్రమ శాంతిదళ నాయకుడును మహాత్ముని ఆహ్వానించి పుష్పమాలాలంకృతుని గావించిరి. మహిళాశ్రమ విద్యార్థినులును, కార్యకర్తలును మహాత్మునికి అభివాదనల నర్పించిరి.

ప్రయాణశ్రమకు మహాత్ముడు బాగుగా తట్టుకొనగలిగెను. తన స్పెషల్ ట్రెయిను గార్డుకును, ఇంజన్ డ్రైవరుకును కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించి మహాత్ముడు మోటారులో సేవాగ్రాం వెళ్లెను.

సేవాగ్రాంలో ఉత్సాహం పురుషులను కాంగ్రెసు వారులనేకులు మహాత్మునికి అఖండమగు స్వాగతి మొసంగిరి.

సి. రాజగోపాలాచారి

సిమ్లా, జులై 18 శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు సిమ్లానుండి మద్రాసుకు బయలుదేరి వెళ్లిరి.

శ్రీ పండిత పంత్

నైనిటాల్, జులై 18 కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులగు పండిత గోవింద వల్లభ పంత్ గారు నేటి మధ్యాహ్నము సిమ్లానుండి యిచ్చటికి విచ్చేసిరి.

(అ. ప్రె.)

సిమ్లానుంచి పట్టాభిగారిరాక

బెజవాడలో సత్కారము

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, జులై 17: కాంగ్రెసు కార్యవంతు సభ్యుడు డాక్టరు పట్టాభిగారు యీ ఉదయం ఎక్స్‌ప్రెస్‌లో సిమ్లా నుంచి వచ్చేశారు. స్టేట్ కౌన్సిల్ మెంబరు ఆనరబుల్ యం. తిరుమలరావుగారు వారి వెంట వచ్చారు.

రైలుస్టేషన్‌లో ప్లాట్‌ఫారం మీద వలంటీరుదళంవారు బారులుతీరి జోహారు చేశారు.

అయ్యదేవర కాళేశ్వరరావు, పురుషిల్లి చిట్టి, పోతిన గణపతిరావు పాత్రుడు, శరణు రామస్వామిచౌదరి, మంతెన వేంకట్రాజు మున్నగు కాంగ్రెసు ప్రముఖులు పట్టాభిగారికి స్వాగతం చెప్పి పూలదండలు వేశారు.

పట్టాభిగారు పెట్టెలోనుంచి దిగుతూనే ప్రకాశంగారున్నారా అని అడిగారు. లేరు. వెళ్లిపోయారు. తిరిగి 22 న వస్తారని కాళేశ్వరరావుగారు చెప్పారు.

పట్టాభిగారు, తిరుమలరావుగారు సాయంత్రం బహిరంగసభలో ఉపన్యసిస్తారు.

రైలుస్టేషను గాంధికి జై, పట్టాభికి జై అనే జయశబ్దాలతో మార్మోగింది.

ఒరిస్సాఆంధ్రుల యిక్కట్లు

డా॥ పట్టాభిగారి అభిప్రాయం

డా॥ పట్టాభి సీతారామయ్యగారిని గంజాం కొరాపుట్టి ఆంధ్రమండలి ఉపాధ్యక్షులగు డా॥ పి. సత్యనారాయణగారు సిమ్లాలో కలుసుకొని ఒరిస్సా ఆంధ్రుల యిక్కట్లనుగూర్చి విన్నవించిన సందర్భంలో పట్టాభిగారు యిట్లు ప్రకటించి:—

"ఒరిస్సా దేశంలోనున్న ఆంధ్రుల యిక్కట్లు కొత్తవి కాకపోయినా, నానాటికి కొత్తవి సంక్రమించుచున్నవి. ఉత్తర మదరాసు సరిహద్దు పక్షపాతంతో ఏనాడు నిర్ణయింపబడిందో ఆనాటి నుండి యీ యిక్కట్లు ప్రారంభమయినవి. అధికారంలోనున్నవారు సామాన్య జనుల గోలను సంతృప్తిపరచి తమ అధికారం ఘట్టిపరచుకొన జూతురు. ఇవి పోవాలన్న మూలకారణం తొలగించాలి. చిరకాలంనుండి ఉన్న యిక్కట్లులు పోగొట్టుటకు సక్రమపద్ధతులనుతగినన్యాయపరిచేయాలి."

(యు. ప్రె.)

రాజకీయ ఖైదీల విడుదల

వైస్రాయికి మౌలానా అజాద్ లేఖ

కలకత్తా, జులై 19: రాజకీయ ఖైదీల విడుదల గూర్చియు, కాంగ్రెసు సంస్థలపై ఆంక్ష తొలగించుటను గూర్చియు తాను రాజప్రతినిధికి వ్రాసియుండెనని ఒక ఇంటర్‌వ్యూలో కాంగ్రెస్ అధ్యక్షులు మౌలానా అజాద్‌గారు చెప్పిరి. "నాలేఖకు యింకా యెట్టి సమాధానము రాలేదు. ఐనప్పటికి రాజకీయ ఖైదీల విడుదల కాంగ్రెస్ సంస్థలపై ఆంక్ష తొలగింపు చాలవ్యత్యాసంతో జరుగునని నేను ఆశించుచున్నాను" అని అజాద్‌గారనిరి.

నాలుగైదు వారములలో అ. భా. కా. కమిటీసభ జరుపవలెనని తాను తలచుచుండెననిన్నీ, అప్పుడే కాంగ్రెస్ కార్యవర్గసభ జరుపవలెనన్నీ వారనిరి.

98 వ సెక్షను అమలులోనున్న రాష్ట్రముల

కృతజ్ఞత

వెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా బింగినిపల్లె గ్రామ నివాసి [illegible] గారు గ్రామ వాస్తవ్యులు ధర్మముగా పేరూరు సుబ్బారావుగారి స్వాధీనంలోని [illegible] ఖాతా నం. 425–0–0 లు సదరు మన్నారు వుగారు మా గ్రామములో పరమపదించగా యిచ్చినారు. కావున వారికి మా కృతజ్ఞత తెలియజేయుచున్నాము.

బింగినిపల్లె గ్రామము వారు.

విన్నపము

రైల్వే ప్రతిబంధకముల వలన మా కాంట్రాక్టుదారులకు వారి ఆర్డరు ప్రకారం సరుకు సప్లయి చేయలేనందుకు విచారించుచున్నాము. సాదా అగ్గిపెట్టెలు, ఎంబు అగ్గిపెట్టెల స్టాకు మా వద్ద తగినంత వున్నందున త్వరలోనే ఆర్డరులప్రకారం సరుకు పంపగలమని ఆశించుచున్నాము.

M. SUBRAMANIA PILLAI,
Proprietor, Ganesh Match Works,
SATTUR.
నాణ్యమైన అగ్గిపెట్టెల మార్కుపేరుగల

ప్రకటన

పశ్చిమగోదావరిజిల్లా నల్లమాడు శివారు గొల్లగూడెం తాలూకా కిరప్పే నం. 644 రు బాఖాలా యన్–రెట్ల భూమి నాకే హక్కయి యుండి, యీ భూమిపై వచ్చిన ఫలసాయం లేదు నాగనబోయిన దినవెంకన్న భార్య వీరమ్మకు అనుభవించుటకు మాత్రమే హక్కు గలదిగా బట్టి, యితరు లెవరున్న సదరు వీరమ్మ వల్ల దానములు గాని క్రయములు గాని పొందకూడదనిన్ని, అట్లు పొందినయెడల నష్టపడుదురనిన్ని యిందుమూలముగ తెలియజేయడమయినది.

నాగనబోయిన పోతురాజు నిశాని,
పక్కిపల్లి గోకవరం శివారు కొత్తగూడెం.

నోటీసులు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నం 4319/44
వాది:—అక్బరి.
ప్రతివాది:—జ్ఞానాబిరాం నాయుడు, ఆవడి.

పైదావా 20-7-45 తేదీ 1వ కోర్టులో విచారణకు వాయిదా వేయబడినది. నీవు హాజరుకానిచో నీపరోక్షమున తీర్మానించబడును.

ఎస్. రామచంద్రన్,
వాది తరపు అడ్వకేటు.

మద్రాసు స్మాలుకాజెస్ కోర్టు
ఎస్. సి. 881 ఆఫ్ 1945
వాది: టి. రామసుబ్బయ్య శ్రేష్ఠి.
ప్రతివాదులు: చిన్న కొల్లయప్ప, చల్లమయ్య (జగన్న కుమారులు) కొల్లపట్టి గ్రామం, పింగవరం మజరా, తాడిపత్రి తాలూకా.

మీతండ్రి వ్రాసియిచ్చిన ప్రోనోటు బాకీ రు1017/- ఖర్చులతో రాబట్టుకొనుటకు వాదితెచ్చిన పైదావా చీఫ్ జడ్జిగారియెదుట 27-7-45 విచారణకు వాయిదా వేయబడినది.

మదరాసు 18-7-45 } ఎస్. కుప్పుసామి, వాది తరపు అడ్వకేటు.

బెంగాల్ నాగపూర్ రైల్వే.

పూరీలో రథ జాత్ర వుత్సవమునకు రైలు ప్రయాణ నిషేధము.

కలరా నివారణకు టీకాలు వేయించుకున్నట్లు 1945-వ సం॥ ఫిబ్రవరి 1-వ తేదికి పూర్వము కాకుండ, యీ విషయములో అధికారము పొందిన ఆఫీసరుగారి నుండి యివ్వబడినఒక సర్టిఫికెటు పొందియున్న తప్ప, తదితరుల కెవరికిన్నీ 1945-వ సం॥ జూలై 20-వ తేదిమొదలు 31-వ తేదివరకు (రెండురోజులుసహా) దిగువ స్టేషనులకు ప్రయాణము చేయుచున్నట్లు తలంపబడినవారికి, ఒరిస్సా గవర్నమెంటు వారి వుత్తరువుల ప్రకారము యే తరగతి టిక్కెట్లుగూడ యివ్వబడవు. 1945-వ సం॥ ఫిబ్రవరి 1-వ తేగి లార్వము యివ్వబడిన యే సర్టిఫికెటు గూడ అంగీకరింపబడదు.

కటక్	పూరి
బరంగ్	బలుగాన్
మంచేశ్వర్	గంగాధరపూర్
భువనేశ్వర్	కుహూరి
రెమూంగు	కలుంపరఘాట్
కుర్దా రోడ్	నిరకర్ పూర్
డెలాంగు	టపంగ్
సఖిగోపాల్	కెయిపదార్ రోడ్
మలాటిపట్ పూర్	

నోటు:—పైన తెలిపిన టీకాల సర్టిఫికెటు, మిలిటరీ వుద్యోగులు, 8 యేండ్లలోపు బిడ్డలు, విషయములోను, ఒరిస్సా, డైరెక్టర్ ఆఫ్ హెల్తు అండ్ ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ ప్రిజన్సు లేదా ఒరిస్సా, అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ హెల్తుగార్లు యిచ్చిన సర్టిఫికెట్లుగలవారి విషయములోను అవసరము లేదు.

కమ్మర్షియల్ ట్రాఫిక్ మేనేజరు,
బి. ఎన్. రైల్వే, కలకత్తా.

యావత్ భారతజాతికి మహా అవమానం

సిమ్లాసభ వైఫల్యంపై దేశభక్తుని ఆవేదన

చెన్నపురి, జూలై 19 వీలుబిక్కి నే ఒక్కొక్క రాజ్యాన్ని ఏలగల మహారథులు గాంధీ, నెహ్రూ, అజాద్‌లను సిమ్లా పిలిపించి వేవెల్ ఒక నాటకం ఆడాడు. వేవెల్ సర్వస్వాధి కలవాడైనే కావచ్చు. ఎన్నికల సంరంభంలో లేబరు పార్టి ప్రముఖుల ప్రసంగాలు విని వారు నెగ్గివేస్తారేమో అనే భయంతో ఏకోన్లాను నిచ్చి అతన్ని తమ ఏజెంటుగా పంపారు భారతదేశానికి పంపించారు. వారి కార్యం బాగానే సాధించాడు. పరిపూర్ణమైన అధికారాన్ని ఎన్నడూ బ్రిటను చేతులారా వదులుకోదు. సిమ్లాసభ వైఫల్యం యావద్భారతజాతికి అపజయమేగాక మహావమానం" అని దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు గారు నిన్నసాయంత్రం సౌందర్యమహాలులో మద్రాసులోని కాంగ్రెసు అసెంబ్లీ వారి యాజమాన్యమున జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ చెప్పారు. శ్రీమతి రుక్మిణీలక్ష్మీపతిగారు అధ్యక్షస్థానాన్ని అలంకరించారు. గుంటూరు నరసింహారావు గారు స్వాగతం చెప్పారు.

శ్రీ వెంకటప్పయ్యపంతులుగారు తమ ప్రసంగంలో ఇట్లా చెప్పారు —

స్వరాజ్యం ఊరికే వచ్చేదికాదు. 77 ఏండ్లు ఎంచరినో బలిఇచ్చుకుంటేనేగాని ఐర్లాండు స్వరాజ్యాన్ని పొందలేకపోయింది. మనం ఇంతవరకు చేసిన త్యాగం గొప్పదే కావచ్చు. అదొక లెక్క కాదు. ఇంకా మరెందరో యువకులు పెద్దలు దేశంకోసం అర్పణకావలసి వుంది. బ్రిటను నిజంగా చూసి, చూసి అధికారాన్ని ఇస్తుందా? తలుచుకుంటే, మహా కాంగ్రెసు సంస్థను యావత్తూ నిషేధించి ఎంతో మందిని కారాగారాల పాలు చెయ్యలేదు! 5 కోట్లమంది ముస్లిములు మా నాయకుడు కాదంటున్నా, జిన్నా ముస్లిముల ఏకైక నాయకుడు కాదని 80 కోట్ల ప్రజానురాగానికి వేవెలు పాత్రుడు కాలేడా! జిన్నా బంతపట్టుపట్టాడు. అన్యాయానికి పాల్పడ్డాడు. అన్యాయపరులు అడుగుతూన్నా, తాత్కాలికంగానే కదా అని కాంగ్రెసు సంపూర్ణ సహకారం చేస్తానన్నా, జిన్నాతృప్తిపరచ లేకపోయారు. జిన్నా కాదన్నాడని వైస్రాయి మిగతా ప్రజలందరినీగూడా కాదన్నాడు. అయినా మీ పరిపూర్ణ సహకారం వాంకాలని వైస్రాయి అర్థించాడు. అజాద్, నెహ్రూలు అందుకు మేము సిద్ధమే నన్నారు. ఇదేకో నాకు మహాచిత్రంగా ఉంది!

అయిపోయింది అదిగో కేంద్రంలో మరవాళ్లు వచ్చేశారు. ఇక రాష్ట్రాల్లో ప్రధానులమూ తాము, మంత్రులమూ తాము. అని మనవారు కొందరు ఊరూరాలు గారు కాని ఆ ఉత్సాహం చల్లారిపోవటానికి అంతకాలమైనా పట్టలేదు. ఈ నాడు పల్లెలవారెంత కష్టపడుతున్నారో బస్తీల వారికి తెలియదు. గింజలు దొరకవు. కట్టెలుండవు. కిరసనాయిలు దొరకదు. పొయ్యి మీద కి లేగు. పొయ్యి కిందకి లేదు. నానాటికి ప్రజల కష్టపరంపరలు పెరిగిపోతున్నాయేగాని, ఈ ప్రవాహానికి అంతులేకుండా ఉంది. మళ్లీ దాస్యవృత్తి శాశ్వతమైనట్లుంది. ఈ కష్టకాలం ఎన్నాళ్లు! పోనీ తాత్కాలికంగానైనా పదవుల్లోకిస్తే ప్రజలు కష్టాలు కొంతవరకు గట్టెక్కించవచ్చునని, స్వరాజ్యానికి సోపానం నెయ్యవచ్చునని వీరాశించారు. కాని వారికీసంగతి తెలుసు. మనం ఏమి అవమానంచేసినా శక్తిలేనివారమని సరుకున్నారు. లేకపోతే, ఇంత సంస్కృతి ఇంత నాగరికత, ఇంత విజ్ఞానం కల పురాతన దేశాన్ని అంత మలకనగా, మహావమానం చేస్తారా? దీన్ని మనం మెల్లిగా మింగి ఊరుకోవడమేనా? ఈ సమయంలో కాంగ్రెసు సిద్ధాంతాలకు విరుద్ధ సిద్ధాంతాలుగల కమ్యూనిస్టులు కాంగ్రెసులో ఉండారు.

కర్తవ్యం

అయితే కర్తవ్యం ఏమన వచ్చు? ఆవేశపడి, ప్రయోజనంలేదు. ప్రశాంతమనస్కులమై దీర్ఘాలోచనా నంతరం, కర్తవ్యాన్ని నిర్ణయించుకోవాలి. ఇక ఏమి చేస్తారని ఆజాద్‌గారిని ఎవరో అడిగారు. ఏమి చేసేదీ చెప్పలేమనీ, కేంద్రములో అధికారం లేనిచో రాష్ట్రాల్లో పదవులు స్వీకరించటం కష్టమనీ అజాద్ చెప్పాడు. అవునని గాని కాదని గాని ఖండితంగా చెప్పలేదు. ఏమైనా ప్రభుత్వ వైఖరి అస్పష్టంగా ఉండటం ఆశ్చర్యపడ్డారు. మన మహాత్ముడు నిర్ణయించిన పంథా పోతూ, కార్యసంఘ ఆజ్ఞానుసారం స్వరాజ్య పోరాటానికి సర్వదా సన్నద్ధులయ్యేగానే ఉండాలి."

అధ్యక్షురాలు ఇట్లా చెప్పారు మా పార్టీ అనేది ఈ దేశంలో ఉండగా ఆ భావం అనేది మనకు కలగటం కల్ల. బ్రిటిషువారు మన్నూర్యకం ఇంకేయూనువదలి పోతారనుకోవటం కల్లలే. ఎల్లాగైతేనేం మంచి వలపన్ని వేవెల్ మన నాయకులందర్ని సిమ్లా పిలిపించి వేవెల్ మంచి తంత్రమే చేశాడు. ఒక్కమాట నిశ్చయం. మనం పోరాడి సంపాదించుకుంటేనేగాని మనకు స్వరాజ్యం రాదని తేలిపోయింది. అందుకు మనమంతా కృషి చెయ్యాలి."

పదవన వాచనంతో సభ ముగిసింది.

కాంగ్రెస్‌తో రాజీపడడానికి కమ్యూనిస్టు పార్టీ తాపత్రయం!

మహాత్మాగాంధి ప్రశ్నలకు జోషీ జవాబులు

ఇది ప్రజాయుద్ధం కాజాలదని విస్పష్ట ప్రకటన

బొంబాయి, జూలై 17 బొంబాయిలోని "పీపుల్స్ పబ్లిషింగ్ హౌసు" వారు మహాత్మాగాంధీకీ, అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పి. సి. జోషీకీ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రచురించారు. ఈ ప్రచురణవల్ల కమ్యూనిస్టు పార్టీ ఎంత మహాత్ముని వైఖరి ఏవిధంగా వున్నదీ తెలుస్తున్నదని ఇండియన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు.

గాంధిజీ ఒక లేఖలో ఈ విధంగా వ్రాశారు: "తమ పార్టీని ఏకోపధంగా బతికించుకోవడం, చేతికి ఏ కర్ర దొరికితే దానితో ఎదటివాణ్ణి బాదడమేగా తప్ప కమ్యూనిస్టులకు ఏ విధమైన నీతినియమాలు వున్నట్లు లేవని నిజాయితీపరులైన కాంగ్రెసు వారులు (వివిధ రాష్ట్రాలకు చెందినవారు) నాతో చెబుతున్నారు. ఇదే విషయాన్ని ఉత్తరాలద్వారా కూడా తెలియజేస్తున్నారు. వీరందరూ చెబుతున్న విషయాన్ని ఆధారంగా పెట్టుకొని నేను ఈ అభిప్రాయానికి రావడం లేదు. బాల్లివాలా, జోషీ, హబిబ్‌లను ఖండించడానికి సాహసించలేను."

ఇవి మహాత్మునికీ, కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శికీ 11 మాసాలగా జరుగుచున్న ఉత్తర ప్రత్యుత్తరాలు. గాంధిజీ ప్రశ్నలకు, జోషీ సమాధానాలు ఇచ్చాడు. "ప్రజాయుద్ధం" అనే రెండు మాటలలో "ప్రజ" అనే మాటకు అర్థమేమిటని మహాత్ముడు జోషీని మొదట ప్రశ్నించాడు. ఈ ప్రశ్నకు సమాధానంగా యుద్ధానికి సంబంధించినంతవరకు కమ్యూనిస్టుపార్టి విధాన మేమిటో జోషీ గాంధిజీకి వివరించాడు. జోషీ పంపిన ఈ సమాధానంపై మహాత్ముడుచేసిన వ్యాఖ్యానంవల్ల, ఉభయుల దృక్పథాలలో విశేష భేదాభిప్రాయంవున్నట్లుస్పష్టపడుచున్నది

ఈ యుద్ధాన్ని ప్రజాయుద్ధం అన్నందువల్ల అనేకఅపోహలకు అవకాశమిస్తున్నారని కనీసం ఒక ప్రజాపక్షంఅయినా ఈ యుద్ధాన్ని ప్రజాయుద్ధం అన్నదని ప్రభుత్వం ప్రకటించుకోడానికి పిలవుతుందని ప్రకటిస్తూ గాంధిజీ ఇలా వ్రాసినారు "మిత్రరాజ్యాలతో, కొంతవరకే రష్యా వేరనంత మాత్రాన అంతవరకూ సామ్రాజ్య యుద్ధంగా ఉండి ఆ మరుక్షణంలో ప్రజాయుద్ధం కాజాలదనికూడా నేను సూచిస్తున్నాను."

మహాత్ముని రెండవప్రశ్న: కమ్యూనిస్టు పార్టీ ఆర్థికస్థితికి సంబంధించినది. పూర్తిక్కా పుస్తకాలను నేను తనిఖీ చేయడానికి ఒప్పుకుంటారా అని గాంధిజీ ప్రశ్నించాడు. ఇందుకు చేయవచ్చునని జోషీగారు బదులు వ్రాశారు.

గత రెండు సంవత్సరాలలో నాయకుల అరెస్టు విషయంలోనూ, కార్మిక సమ్మెబార్ల అరెస్టు విషయంలోనూ ప్రభుత్వాధికార్లకు కమ్యూనిస్టులు సహాయపడుతున్నారనడం సర్వ అబద్ధమని జోషీగారు మహాత్మునికి తెలియజేశారు. ప్రతికూల ప్రదర్శనలు చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెసు సంస్థలో రహస్యంగా చొరబడాలనే పద్ధతిని కమ్యూనిస్టులు పెట్టుకున్నారా అని గాంధిజీ ప్రశ్నించాడు. ఇందుకు జోషీగారు సమాధానం ఇచ్చారు. "కాంగ్రెసుసంస్థ దేశానికి అంతటికీ వర్తించే జాతీయసంస్థ. దేశభక్తులైన సోదర సోదరీమణులందరికీ దానిలో స్థానం వున్నది. అందువల్ల మేము అందులో వున్నట్లే. శక్తిధారపోసి జాతీయవిమోచనంకోసం పాటుపడడానికి అందరికీ స్థానం వుండాలి. ఎవరెన్ని అపనిందలు వేసినప్పటికీ, మేముఈ హక్కును కోల్పోలేము."

బాహ్య ప్రపంచంనుంచి కమ్యూనిస్టు పార్టీకి ఏవైనా ఉత్తర్వులు వస్తుంటవా అన్నది గాంధిజీ వేసిన ఐదవప్రశ్న. ఇందుకు జోషీగారు ఈ సమాధానం ఇచ్చారు. "మాను అనుసరించవలసిన విధానాన్ని పార్టీయే నిర్ణయించుకుంటుంది. తమ ప్రజల క్షేమాన్ని, ప్రపంచ ప్రజల క్షేమాన్ని అవగతం చేసుకున్న కారణంచేత పార్టి తనకు తానే ఇలా నిర్ణయించుకోవడం అవసరం.

కమ్యూనిస్టుపయిన్ని లేప్పుబడుతూ ఎవరైనా ఏవైనా ఉత్తరాలు వ్రాస్తున్నట్లయితే, వాటినిగురించి నిష్పాక్షికంగా విచారణ చేయడానికి కాంగ్రెస్ ప్రముఖులైన శ్రీమతి సరోజినీదేవి, రాజగోపాలాచారి, భూలాభాయిదేశాయిగారలచేత పంచాయితీ జరిపించవచ్చునని శ్రీ జోషీగారు సూచించారు.

అస్సాములో కాంగ్రెసు మంత్రివర్గం

కాంగ్రెసు వర్కింగు కమిటి ఆదేశము

బొంబాయి, జూలై 18: అస్సాం రాష్ట్ర అసెంబ్లీ సభలోని కాంగ్రెసు పార్టీ నాయకుడు గోపీనాథ్ బార్డోలీ గారు అస్సాములో అవసరమైతే కాంగ్రెసు మంత్రివర్గమును తిరిగి ఏర్పాటు చేయవలసినదిగా కాంగ్రెసు వర్కింగు కమిటీవారు ఉత్తరువు చేశారు.

ఇప్పుడు అస్సాములో సాదుల్లాగారి మంత్రివర్గం ఉన్నది. సాదుల్లాగారి పార్టీతో కాంగ్రెసు తమకు ఉంచలదనే నమ్మకము తమకులేదని సాదుల్లాగారితో బార్డోలీగారు యిదివరకే తెలియజేశారు.

ఇప్పుడు అధికారంలో ఉన్న మంత్రి వర్గమునకు చెందిన పార్టీవారికిన్ని కాంగ్రెసుపార్టీవారికిన్ని, పరస్పర సమాధానమును కలగజేయుటకు ప్రయత్నములు చేయబడినవి. కాని ఆప్రయత్నములు కొనసాగలేదు. అందువల్ల ప్రస్తుత మంత్రి వర్గమును కాంగ్రెసుపార్టివారు హర్షించి ఆమోదించవలసిన అగత్యము లేదనియు, అవసరమైతే కాంగ్రెసు మంత్రివర్గమునే ప్రతిష్ఠించుటకు ప్రయత్నము జరుగవలెననియు బార్డోలీగారికి కాంగ్రెసు వర్కింగుకమిటీ ఉత్తరువులు జారీచేసింది.

కాంగ్రెసు అసెంబ్లీపార్టీ ద్రవ్యనిధి

అస్సాము కాంగ్రెసు అసెంబ్లీపార్టి తాలూకు ద్రవ్యనిధి రూ 3,622 లు అస్సాం ప్రభుత్వము స్వాధీనపరచుకొన్నది. ఈ అసెంబ్లీ కాంగ్రెసుపార్టి అక్రమసంఘముగా ప్రభుత్వము వారిచే నిషేధింపబడి యుండలేదు. గనుక, యీ ద్రవ్యనిధిని తిరిగి సదరు అసెంబ్లీపార్టికి యిచ్చివేయవలెనని అస్సాం ప్రభుత్వపు చీఫ్ సెక్రటరీకి అస్సాం మాజీప్రధాని రపీనాథ్ బార్డోలీగారొక లేఖ వ్రాసియున్నారు.

"మీ ప్రభుత్వాన్ని ఇక బలపరచలేము"

అస్సాం ప్రధాని సాదుల్లాకు బార్డోలాయ్‌లేఖ

గౌహతి, జులై 17: అస్సాం రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసు-స్వతంత్ర ముస్లిం పక్ష నాయకుడైన గోపీనాథ్ బార్డోలాయ్ గారు రాష్ట్ర ప్రధాని సర్ మహమ్మద్ సాదుల్లాగారికి ఒక లేఖ వ్రాసిరి. ఈ లేఖలో వున్న విశేషం: "రాష్ట్ర ప్రభుత్వ పక్షానికీ, ప్రతికూల పక్షానికీ మధ్య గత మార్చి నెలలో ఒక ఖరారు జరిగింది. ఆ ఖరారు నామాలోని షరతులను ప్రభుత్వం ఇప్పటివరకు ఆచరణలోకి తీసుకురాలేదు. అందుచేత, కాంగ్రెసు సభ్యులు, స్వతంత్ర ముస్లిం పక్ష సభ్యులు ప్రభుత్వాన్ని ఇకమీద బలపరచజాలరని తెలియజేస్తున్నాము."

ఈ లేఖ ప్రతిని ఒకదాన్ని అస్సాం గవర్నరుకు కూడా పంపడమైనది.

'ఐర్ ప్రజాస్వామికదేశమే'

ఐర్ ప్రధాని ఈమన్ డివెలరా ఉద్ఘాటన

డబ్లిన్, జూలై 17: ఐర్ ప్రజాస్వామికమేనని, ఆహోదా అనుభవిస్తూనే అది బ్రిటిషు కామన్వెల్తులోని రాజ్యాలలో ఒకటిగాఉండనీ ఐర్ ప్రధానమంత్రి ఈమన్ డీవాలెరా నేడు దయల్‌లో ప్రకటించాడు

ఎటువంటి రాజ్యమైనా అది ఉన్నపరిస్థితినిబట్టి తెలుస్తుందిగాని నేనన్నదాన్నిబట్టకాదు. రాజకీయంగా దీనిని ఏవర్గం కిందికి తీయవచ్చునన్నదే రాజ్యాంగ విషయాలలో ప్రామాణికురైన వ్యక్తి ప్రధాన సూత్రాలను పరిశీలించి తేల్చవలసినదేగాని ఎవరుపడితేవారు చిత్తమొచ్చినట్లు తేల్చరాదు. అని డీవలెరా అన్నాడు.

"మన రాజ్యాంగం మాదిరి రాజ్యాంగాలుగల రాజ్యాలు ప్రజాస్వామికాలని స్పష్టంగా కనిపడుతున్నాయి. ఇంకా ఎవరైనా మనదేశం ప్రజాస్వామికం కాదనేటట్లయితే నేను వారితో వాదించలేను. ఎందుకంటే ఉద్యమాలకూ సామాన్యమైన భేదమేగాని, భావాలుగానీ లేవు.

మనదేశం 8 సంవత్సరాలనుంచీ ప్రజాస్వామికంగానే ఉంటోంది. 1937 డిసెంబర్ 29 వ తేదీన మన కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుంచీ మనం స్వతంత్ర ప్రజాస్వామికంలోనే ఉంటున్నాం" అని డీవలెరా ఉద్ఘాటించాడు.

'జిన్నా పెంకెపట్టు'

సిమ్లాసభ వైఫల్యమునకు కారణము

డాక్టరు ఖాన్ సాహెబు ప్రకటన

పెషావరు, జూలై 18: సరిహద్దురాష్ట్ర ప్రధాని డాక్టరు ఖాన్ సాహెబుగారు నేటి ఉదయము సిమ్లానుంచి యిచ్చటికి తిరిగి వచ్చిరి.

సిమ్లాసభ విషయమై ప్రశ్నింపగా, జిన్నాగారు పెంకెపట్టు పట్టినందువల్లనే సభ భగ్నమయ్యెనని డాక్టరు ఖాన్ సాహెబుగారనిరి. సభ భగ్నమగుటకు బాధ్యతను వారు పూర్తిగా జిన్నామీద మోపిరి. 'ఇట్టి సభలలో నాకు నమ్మకము లేదు. ఈ సభలు మనకు స్వాతంత్ర్యము చేకూర్చవు. విప్లవముల వల్లనే అస్పృశ్యతంత్ర దేశములకు స్వాతంత్ర్యము లభించును. సిమ్లాసభవల్ల ప్రజలలో రాజకీయ ప్రబోధము హెచ్చినది" అని డాక్టరు ఖాన్ సాహెబుగారనిరి.

సిమ్లాలో అధికారులను కలసికొని సరిహద్దురాష్ట్రమునకు చెక్కుచెదరకోటకై ప్రయత్నించెదనని, ప్రస్తుతము 200 టన్నుల లభించెనని, త్వరలో యింకా వచ్చునని, రంజాన్ వారములో ఉపవాసము వుండు వారికి చక్కెర యిబ్బడిగా లభించునని డాక్టరు ఖాన్ సాహెబుగారు చెప్పిరి. (అ. ప్రె.)

కార్పొరేషను కాలేజి

మదరాసు కార్పొరేషనువారు నగరంలో ఒక సెకండు గ్రేడు కాలేజి స్థాపించవలెనని మేయరు కార్పొరేషను సంఘమునకు సూచింపనున్నారు. ఈ కాలేజీ ప్రారంభ ఖర్చు రూ 5 లక్షలునను. కాలేజీలెపుడు నష్టంవచ్చే సంస్థలు కావు గనుక ప్రభుత్వంవారు యిందు కంగీకరింతురని తెలియుచున్నది.

మదరాసు కార్పొరేషను

మదరాసు, జూలై 18. కార్పొరేషను సంఘం సాధారణ సమావేశము నిన్న సాయంకాలం జరిగి నప్పుడు అనేక సాధారణ పరిపాలనా సంబంధమగు విషయములు ఆమోదించబడెను. త్రాగుకారులందు స్త్రీలకు స్థలము ప్రత్యేకించుటకు యేర్పాటు చేయమని ప్రభుత్వంవారిని కోరగా వారు నిరాకరించిరి. ఆజబాబుపై సభ్యులు పలువురు విమర్శించిరి. త్రాగుకారులందు స్త్రీలు నిలుచుని ప్రయాణం చేయలేక కిలిగి పోవుచున్నారనియు, పురుషులు గూడ తరుచు నిలిచో లేక కొందరు స్వబోధ్యం మాసుకొని ఆడవారిని మర్యాదచేసి కూర్చోపెట్టుట మానుదున్నారనియు చెంగల్వరాయనుగారనిరి. కొన్నేళ్ల క్రింపట స్త్రీలకు ప్రత్యేకస్థానము లుండేవని టి. పి. లక్ష్మణస్వామి మదలియారు గారనిరి.

వీధులలో యింట్లముందు నెత్తిపోయుటకు సిమెంటు తొట్టెలు కట్టుటకు రూ 2,48,000 ఖర్చుచేయుటకు సూచనపై ఒక గంట చర్చ జరిగినపైన, ఆవిషయమై విచారించి నివేదింప ఒక ఉపసంఘము నియమింపబడెను.

చర్చ సమయమున కమిషనరు మంచి పేరు తెచ్చుకోవాలని యింతఖర్చు తలపెట్టెనని ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరు గారనగా, కమిషనరు షినాయిగారు రాకేపించిరి. నిండుగర్భితంగానున్న [illegible] లనరాదని షినాయిగారనిరి. మేయరు వారిద్దరికి సర్దుబాటు చేసిరి.

మీ గొంతును, ఊపిరితిత్తులను అంటువ్యాధులనుండి కాపాడుకొనుడు

దగ్గు, జలుబు, గొంతునొప్పి వగైరాలున్న పెప్సు ఆంటిసెప్టిక్ తప్పక సరిచేయును. మీ గొంతులో నానిన వెంటనే విలువైన ద్రవమును కల్గించును. ఆ ద్రవము ఊపిరి పీల్చునపుడు మీ ఊపిరితిత్తుల లోనికి ప్రవేశించును. పెప్సు ఎటువంటి పరిస్థితులలైనను మార్చును. ఊపిరితిత్తులను కాపాడును.



పెప్సులోని విలువైన సారము ద్రవముగా నుండును. పెప్సుబిళ్లలను గ్లాసుసీసాలలో ప్యాకింగుచేసి మైనములో సీలుచేయబడినవి. ప్రయోగశాలలో ఒక విధమగా పరీక్షించబడినవి. దేవిదమము ముఖ్యమైన దాక్షలలో ముద్రించిన కరపత్రములు పుచ్చుకొనుడు

ఏజెంట్లు: మెసర్సు దాదా & కో., ఎ. టి. మదరాసు.

పెప్సును సేవింపుడు

PEPS

చిమనివారగ కమిషనరు ఆఫ్ ఇండియా లిమిటెడ్



దొరకకపోవడం లేదు—
కాని అమూల్యమైనవి.

ప్రపంచంలో అల్యూమినియం సులభమైన మూలవస్తువు. 60 యేండ్ల క్రిందటవరకు అది ఆభరణాలలోనూ, శాస్త్రీయ దృష్టిలో ఒక విచిత్రమైన వస్తువు. సెంట్ హెలీనాలో నెపోలియన్ (1808–1873) అల్యూమినియం సంకెళ్లు, పంచాలు, రాజదండాలలో వాడుకుండేవారు.

మన దేశంలో, యింట్లో అవసరములకు పనిముట్ల పనులకు, అల్యూమినియం ఖరీదైనదే అయినా యింకను అమూల్యముగా వున్నది. నేలకాగు, దృఢమగు వుంటి త్రుప్పుపట్టనియగు కాబట్టి దాన్ని పైపులు, గోడ, వాయువిమాన సర్వీసులకు వాడుకున్నారు. దీనిలో విద్యుచ్ఛక్తి ప్రవహిస్తుంది కాబట్టి, దానికి యెక్కువ వంటిగా వుంటుంది.

ఈ అవసరాలన్నిటికి మేము అల్యూమినియం సరఫరా చేస్తాము. అల్యూమినియం తయారు నాణ్యతగల లోహములు ప్రత్యేక విధములకు బొంబాయి, పూనా, కలకత్తా, చెంబర్సు, యింకెక్కడ నుటలో సేల్సు లిమిటెడ్‌కు వ్రాసి తెలియండి.

IK

కమాని మెటల్ ఇండస్ట్రీస్



ప్రసిద్ధిచెందిన చిప్పీడైమండ్ ఆయిల్ ఎక్స్‌పెల్లరులు

భారతదేశమున తలకిరాల నుంచి పేలకొలది పనిచేయుచున్నవి

సోల్ ఏజంట్లు:
కె. యల్. నరసింహారావు అండ్ సన్సు,
ఇంజనీర్లు, బెజవాడ.

Kirloskar సెంట్రిఫ్యూగల్ పంపులు

శ్రేష్ఠమైన సామానులతో ఆధునికమగు యింజనీరింగ్, డిజైను ప్రకారము తయారు చేయబడినది.

- సైడ్ సక్షన్ పంపులు
- హొరిజంటల్ స్ప్లిట్ కేసు (సింగల్ మరియు టు స్టేజిపంపులు)
- మలినముఅడ్డపడనిపంపులు



కెపాసిటి 10 జి. పి. ఎం. నుండి 2000 జి. పి. ఎం. వరకు

కీర్ సోల్యూషన్‌కు, నేతమిల్లులలో యితరపనులకు కావలసిన అన్ని ప్రత్యేకమగు క్యాస్టు ఐరన్ పంపులను తయారుచేయుదుము.

KIRLOSKAR BROTHERS, LTD., ... KIRLOSKARVADI.
కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్., కిర్లాస్కర్ వాడి.

బుద్ధిమంతుని వద్ధతి



ఒక పరిశ్రమకు, యంత్రాలు ఎంత అవసరమో, కావలసిన ఉపకరణాలుకొనే బుద్ధిమంతుడయిన డైరక్టరుకూడా అంతే అవసరం. తోలు, లోహం, కొయ్య పరిశ్రమలలో తయారయిన అన్ని వస్తువులకూ అజాక్సువారి శ్రేష్ఠమయిన పూత చిత్రిక సాధనాలను ఉపయోగించి నట్లయితే మెరుగు ఎక్కువగా కనిపించును.

అ జా క్స

ప్రొడక్ట్స్ లిమిటెడ్

106, ఆర్మీనియన్ స్ట్రీట్

మద్రాసు.

ఫ్లింట్ (ఇసుక)
గార్నెట్
ఎమెరీ
అజాక్ సైట్ వేపరు
గుడ్డ
డిస్కులు
రోల్సు
బెల్టులు
తేపులు
వగైరా., వగైరా.

మేనేజింగు యేజంట్లు:

మురుగప్ప అండ్ సన్సు

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:

మార్షల్ సన్స్ అండ్ కో (ఇండియా) లిమిటెడ్.

పోస్టుబాక్సు నెం. 141 : : మద్రాసు.

A S.—K 10

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తరపున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన షరతులపై యేజంట్లు కావలెను.

వివరములకు

ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
చీఫ్ యేజంట్లు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
యెస్ప్లనేడ్, మద్రాసు.

10 సిగరెట్లు
5 అణాలు

స్థానికమైనట్టి గాని రాష్ట్రీయమైనట్టి గాని పన్నువున్నచోట అట్టిపన్ను అదనము.

ఇపుడు ఇదివరకుకంటె బాగున్నవి



Save for Victory BRITISH WAR SAVINGS MOVEMENT ask Your Bank

NC/18

కిరణాలు

"బీర్బల్"

కొన్ని మాసాలనుంచీ ఒక కాంగ్రెస్ నాయకుడు, ప్రతి రాష్ట్రానికీ వోయి 1942-43 సంవత్సరాల్లో జరిగిన సంఘటనలకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నాడు. ఆ వివరాలను అన్నిటినీ గుదిగుచ్చి గ్రంథస్థం చేయాలని ఆయన ఆశయం.

ఆయన పేరు గోవింద సహాయ్. సంయుక్తపరగణాల శాసన సభా సభ్యుడు ఆయన.

ఇప్పుడు కాంగ్రెస్ కార్యవర్గం వుల్లో పనిచేస్తోంది కనక ఆయన చేస్తున్న పని మరింత అధికారరీత్యా జరుగవచ్చునని పిస్తున్నది.

బొంబాయి 'ఫ్రీప్రెస్ జర్నల్' ఆమధ్య ఒకవార్తను ప్రకటించింది. ఏమనంటే- ఎ. ఐ. సి. సి. మళ్లీ పని ప్రారంభించడంతోడనే 'ఆగస్టు తిరుగుబాటు' చరిత్రను వ్రాసేందుకు వలసిన వివరాలను దేశం వివిధ భాగాలనుంచీ సేకరిస్తుందని. ఈ సమాచారం కాంగ్రెస్ ప్రధాన కార్యస్థానమైన అలహాబాదునుంచి తెలియవచ్చి నట్లుకూడా ఆ పత్రిక ప్రకటించింది.

జరిగిన సంఘటనలబాగ్యతే కాంగ్రెస్ దిట్టలు కాదా అన్న విషయమై న్యాయశాస్త్రరీత్యానూ, కమ్యూనిస్టు దృక్పథం నుంచీ ఆలోచించేవారు ఏమైనా గొణుక్కుంటూ ఉండవచ్చు. ఆయా దృక్పథాలకు సంబంధించిన పదజాలాన్ని వాడవృథాగా వినియోగించవచ్చు. ఏమైనప్పటికీ అది ప్రజలపోరాటం. అది తాను జరిపినదేనని భారత జాతి అంటుంది. భారత ప్రజాసామాన్యం తమ రక్తంతో ఆ అధ్యాయాన్ని వ్రాశారు. ప్రజల ప్రతినిధి ఐన కాంగ్రెస్ దాన్ని చిరస్థాయి చేయడం సమంజసం.

క్విస్లింగ్ బహుమతి

ఈరోజుల్లో మనకు ప్రబలప్రచారంతో కనపడుతున్న ప్రధాన విషయాలు ఇంగ్లాండ్, యూరపులలో జరుగుతున్న క్విస్లింగ్ విచారణలు.

ప్రస్తుతం విలియం జాయిస్, జాన్ అమెరీల విచారణలు దృష్టిని ఆకట్టుకున్నాయి. వాళ్ల ముందుగతి విషయమై తృప్తితో పెదిమలు బిగించేవారు భారత దేశంలో చాలామంది ఉన్నారు.

ముసాలీనీనిచంపి, తన్ని, నూడ ఉమ్మేసి, తలక్రిందుగా వేలాడతీసిన ప్పుడూ, హిట్లర్‌ను గురించి మాయగా ఏమేమో వినవచ్చినప్పుడూ మన దేశంలోని కొన్ని పత్రికలూ, కొందరు ప్రజలూ బాధకు తగిన శాస్తి జరిగిందని ఉప్పొంగి పోయారు.

కాని దేశంలో ఎవరికీ కూడా మన దేశద్రోహులను ఏ విధంగా నిర్వచించాలి అన్న విషయం తట్టినట్టయినా లేకపోవడం గమనించదగిన అంశం. ప్రభుత్వం మాత్రం ఒక విధమైన నిర్వచనం చేసింది. ఆ నిర్వచనం స్వాతంత్ర్యంకొరకు పోరాడే మన దేశభక్తులకు తగిలితుంది. ఐనప్పటికీ, మన దేశంలోనే యెందరు జాన్ అమెరీలూ, ఎందరు విలియంజాయిస్‌లు లేరూ? ప్రచారానికని ఏకో వ్రాయడం, రేడియోలలో ప్రసారం చేయడం మొదలైన వాటిని మించిన పనులను చేసేవారు యెందరులేరూ? వారి విషయంలో ప్రజల కందరికీ ఒక అభిప్రాయంగానీ, దృక్పథం గానీ ఉన్నట్లు కనపడదు. సాంఘికంగా వారిని ఎవరూ వెలివేయడమైనా జరగలేదు. ఇదే కనక 'క్షమించు-విస్మరించు' అనే మహోద్దేశంతోనే అయితే అంతర్జాతీయ దృక్పథంలో మంచి కలిగినవారం అవుతాం. అది కానట్లయితే, మనం సమస్యలను రేపుదొక్కనివారమౌతాము. స్వాతంత్ర్యపోరాటాన్ని సుదీర్ఘకాలం జరుపనివాళ్లమౌతాము. బానిస దేశంలో, అందులోనూ ఆ దేశం స్వాతంత్ర్యంకొరకు చావుబ్రతుకుల పోరాటంలో మునిగి ఉన్నప్పుడు, ప్రతిపక్షానికి తోడ్పడేవారు క్విస్లింగులు కాకపోతే మరెవరూ? మరి వారే క్విస్లింగులైనప్పుడు, ఇతర దేశాలన్నిట ప్రజలూ ఆగ్రహించే దేశాలలోని ఇటువంటి వారికి ఇస్తున్న సోదా ఒక్క మన దేశంలో మాత్రమే వారి కివ్వకపోవడమేమి?

చెకస్లొవాకియా విభజన

కార్పేథియన్ ఉక్రేన్‌ను రష్యా తనలో చేర్చుకొనే ప్రమాదాన్ని నేను మార్చి 31-న తేదీనే సూచించాను.

ఏప్రిల్ 1-న తేదీన చెక్ కాన్సలేట్ వారు నేను అన్నదానికి ఆధారంలేదన్నట్లు ప్రకటించారు

మే 15-న చెక్ ప్రధాని డాక్టర్ ఫీర్లింగర్ కార్పేథియన్ ఉక్రేన్‌లో 'స్వతంత్ర' ప్రభుత్వం ఏర్పాటైనట్లు ప్రకటించాడు.

మే 19-న నేను మళ్లీ ఈ విషయం భవిష్యత్తు విషయమై భయం వెల్లడించాను.

జూన్ 1-న చెక్ కాన్సలేట్ మళ్లీ మన భయాలకు తావులేదనీ, ఆ విషయంలో మాకోశనకు అవసరం లేదనీ ప్రకటించింది.

జూన్ 30-న కార్పేథియన్ ఉక్రేన్‌ను రష్యాలో చేర్చుకొనడమైనదని సోవియట్ ప్రభుత్వం ప్రకటించింది. మరి రెండు రోజులకే వార్సాలోని పోలెండు కీలుబొమ్మ ప్రభుత్వం టీషెన్‌ను చెకోస్లొవాకియాకు ఇవ్వడానికి నిరాకరించింది.

బొంబాయిలోని చెక్ కాన్సలేట్ పతనం దేశంలో ఏమి జరుగుతోందో కూడా ఏమీ తెలియడం లేదంటే ఆ దేశంలో డాక్టర్ బీనిస్ స్థితీ, ఆ ప్రజల స్థితీ ఎంత దీనంగా ఉన్నదో స్పష్టపడుతున్నది.

నా దేశపు త్యాగాల కార్పేథియన్ ఉక్రేన్‌ను గిస్యాకు ధారపోయడంలో పూర్తయినా యనుకోవడానికి లేదు

నాకు తాజాగా తెలియవచ్చినదాన్ని బట్టి రమ్యమైన తేయ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు, కుటుంబాలవారు, కుటుంబాలవారు, హుమాయున్, ముసాలూన్సీ, కుపుసమీ క్రాక్, ప్లుకో, జెంప్లిన్ అనే స్లొవాక్ జిల్లాలలో ప్రజలలో నూటికి 73 మందినుంచీ 95 మంది వరకూ రష్యాలో చేరాలంటున్నారని ప్రచారం చేస్తున్నారు. ఈ ఆక్రమణ దౌష్ట్యం క్రమంగా వ్యాపిస్తున్నట్లున్నది చెక్ ప్రజలకు నా సానుభూతి.

లాహోర్‌లో నెహ్రూకు ప్రముఖుల సన్మానం

అపారమైన ప్రజాదరణ: జవహరుని ప్రసంగం

లాహోరు, జూలై 17 స్థానిక కాంగ్రెసు నాయకులతోనూ, కాంగ్రెసు ప్రచారకులతోనూ పండిట్ నెహ్రూకొంతసేపు సంభాషించాడు. సంజాబ్ శాసన సభ డిప్టీ స్పీకర్ సుదర్శన్, స్థానిక కాంగ్రెసునాయకుడు లాలా భగీరథ్ సచార్ గారీలు ఈ సాయంత్రం జవహర్లాల్ నెహ్రూకు సన్మానం జరిపారు. కొంతమంది హైకోర్టు న్యాయమూర్తులు, శాసనసభ్యులు, కాంగ్రెసు వాదులు, లాయర్లు, వ్యాపారస్థులు, బ్యాంకర్లు దాదాపు 200 మంది ఈ సన్మానానికి హాజరైనారు.

ఈ సన్మానంలోనే 12 వేల రూపాయలు వసూలుచేసి పండిట్ నెహ్రూకు విరాళంగా ఇచ్చారు. ఆ డబ్బును జవహర్లాల్ తనకు వచ్చిన పద్దతిలో ఖర్చు పెట్టుకోవచ్చుననికూడా సూచించారు.

"గాంధి సేవాసేన" అనే బొంబాయి మహిళాసంఘంవారు చక్కని ఖద్దరు చేతిరుమాలను పండిట్ నెహ్రూకు ఇదివరలో బహూకరించారు. ఈ సన్మానంలో ఆచేతిరుమాలను వేలంవేయగా వెయ్యిరూపాయలు పెట్టి ఒకరు కొనుక్కున్నారు. ఫౌంటెన్ పెన్‌ను వేలంవేయగా మరొకరు 3 వేలరూపాయలకు కొనుక్కున్నారు. ఈ కలాన్నే ఉపయోగించి పండిట్ నెహ్రూ జైలులో ఒక గ్రంథాన్ని వ్రాశాడు.

చేతిగడియారాన్నికూడా వేలంవేయండని ఒకరు నవ్వుటాలకి సూచించారు. అది తనకు ఒక ప్రముఖ స్నేహితుని బహూకరణ అనీ, అది తనకే వుండాలనీ, దాన్ని వేలం వేయడానికి వీల్లేదనీ నెహ్రూ మందహాసం చేస్తు సమాధానం ఇచ్చాడు. ఇప్పటివరకు వసూలైన 16 వేల రూపాయలలో కొంత కమలా నెహ్రూ స్మారక నిధికు ప్రతిపాదించ వ్యయపరచేమవుతుందనీ, కొంత, బాలియా జిల్లాలో 1942 సంఘటనలవల్ల సర్వనాశనమై పోయిన గ్రామసీమలో ఆదర్శ గ్రామ నిర్మాణానికై వ్యయపరచడమవుతుందనీ నెహ్రూ తెలియజేశాడు. జవహర్లాల్ నెహ్రూ కొద్దినేపు మాత్రమే ప్రసంగించాడు. శాలిమార్ జిల్లాకు చెందిన గ్రామాలలోని అమాయక కార్మికులు ఒక్కరిని కూడా హతమార్చకుండా కనీసం కొన్ని రోజుల పాటైనా బ్రిటిష్ అధికారాన్ని అంతం చేయగలిగినందుకు నెహ్రూ హర్షించాడు.

పంజాబు ప్రాంతానికి గాని, దేశంలో ఏ ఇతర ప్రాంతానికి గాని తమ ఎస్టేటు వెళ్లినా ప్రజలు అత్యంతాదరణాభిమానాలను కనబరుస్తారని నెహ్రూ ఇలా అన్నాడు:

"ప్రజలు చూపుతున్న ఈ ఆదరణకూ, అంతఃకరణకూ ప్రత్యుపకారం చేయగలనా అని ఆశ్చర్యపడుతున్నాను. ఇంత ఆప్యాయతకూ, అంతఃకరణకూ యోగ్యుడను కావడం ఎలాగా అని కూడా ఆలోచిస్తున్నాను. ఇంతటి ఆదరణ భావభారాన్ని మోయడం చాలా కష్టసాధ్యమైన విషయం. ఎంతటివాడికైనా ఈ ఆదరణ భావాన్ని చూస్తే, గర్వంతో తలతిరిగిపోకమానదు. ప్రజలు ఇంత అపారమైన విశ్వాసాన్ని కనబరిస్తే, ఏ వ్యక్తి అయినప్పటికీ గర్విష్టి గాక తప్పదు. ఇంత ఆప్యాయతకూ, అంతఃకరణకు, నేను ఏ విధంగా వాడనని నాలో నాకే ఆశ్చర్యం వేస్తుంది." తాను మానసికంగానూ, శారీరకంగానూ అస్వస్థుడవుతున్నట్లూ, జైలు నుంచి బయటికి రాగానే, ఎప్పుడెప్పుడు హిమవన్నగపు ప్రాంతం కాశ్మీరానికి వెళ్లదామా అని కుతూహలపడినట్లూ, నెహ్రూ తెలియజేశాడు.

పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఈరాత్రే కాశ్మీరానికి ప్రయాణమై వెళ్లాడు. అక్కడ బహుశా మూడువారాలపాటు విశ్రాంతి తీసుకోవచ్చు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో తన సహచరుడైన డాక్టర్ భూన్ సాహెబు కూడా మరికొందరు నెహ్రూతో పాటు కాశ్మీరానికి వెళ్లారు.

మనసికోత్సాహానికై కాశ్మీర ప్రయాణం

"కేవలం ఆరోగ్యకారణాలవల్ల కాకుండా మనోత్సాహంకొరకు కూడా నేను కాశ్మీరానికి వెళ్లుచున్నాను. కలకలారావంచేసే అక్కడి పక్షిజాలాన్ని కర్ణసంపుటగా పరికించి, వాటితో మమేకమైపోతాను. సెలయేళ్ల శ్రావ్యగానాన్ని నేను లారా వింటాను. హిమావృత పర్వత శిఖరాలనుచూసి ఆనందిస్తాను," అని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఇండియన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరికి తెలియజేశాడు.

18 వ తేదీ ఉదయానికి జవహర్లాల్ రావల్పిండి చేరతాడు. అక్కడి స్థానిక కాంగ్రెసువాదులు ఒక సన్మానం ఏర్పాటుచేశారు. రావల్పిండిలో రెండు గంటలు మాత్రం వుండి ఆసాయంత్రానికే శ్రీనగర్ చేరుతాడు.

పండిత నెహ్రూ కుమార్తె ఇందిర ప్రస్తుతం కాశ్మీరంలోనే వున్నది. తండ్రి, కుమార్తె కలుసుకుంటారు. తన ముద్దుల మనమడిని నెహ్రూ చూస్తాడు. జవహర్లాల్ జైలులోవుండగా మూడు సంవత్సరాలక్రితం అందిరకు కుమారుడు పుట్టాడు. కాశ్మీరంలో రెండువారాల విశ్రాంతి తర్వాత, జవహర్లాల్ పెషావర్ ఎల్లి ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను చూస్తాడు. అతడికో ఒక రోజు గడుపుతాడు.

కాశ్మీరంనుంచి తిరిగి వచ్చేటప్పుడు పండిట్ నెహ్రూ లాహోర్ నగరంలో రెండు మూడు రోజులు వుండాలనుకుంటున్నారు. యూరప్, అమెరికా ఖండాలలో త్వరలో సర్వటనం చేయాలనే ఉద్దేశం పండిట్ నెహ్రూకువున్నది. భారతదేశ పరిస్థితి కొంచెమైనా సర్దుబాటైతర్వాత విదేశాలకు వెళ్లాలని ఆయన వాంఛ. యుద్ధానంతరం యూరప్ ఖండంలో ఏయే మార్పులువచ్చింది స్వయంగా పరిశీలించాలనీ, అమెరికా వెళ్లి తనసోదరి విజయలక్ష్మిని, మేనకోడళ్లనూ చూడాలనీ జవహర్లాల్ అభిలషిస్తున్నాడు.

మదరాసు రేడియో

జూలై 21 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 6-30; మ॥ 2-30 కోట వైద్యయ్య (క్లారియనెట్) మ॥ 2-10 సా॥ 5-30 సి. యస్. రాజలక్ష్మి 3-0 రికార్డులు సా॥ 6-0 లయచిత్రం సా॥ 7-15 టి. కేశవులు (విడేలు) రా॥ 8-0 టి. బృందా టి. ముక్తా రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2-0; తెలుగులో వార్తలు. సా॥ 7-0 గేతావళి. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 వేదారణ్యం యస్. కృష్ణమూర్తి అయ్యర్ (విడేలు) సా॥ 6-0 టి. యస్. మరియానందం రా॥ 8-0 మదరాసులోవలె రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 19:

వేరుసెనగ: (531 పౌ॥ రా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినోవస్ డిటో ఆపీసువెం 73-0-0 74-8-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (స్టీల్‌టాంకులతో నహా) రు. 169-0 0 170-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 20-12-9 కొప్పరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 195-0-0. చక్కెర: కాన్పూరు 52-6-1 53-0 4

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (చిల్లరధర) 54-4-0 పెట్టా బంగారు తులం 79 6-0. వీనువెండి తులము 100-కి (రెడి) 139-0-0 తులం వెండి 1-కి 1-7-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, జూలై 18:

వెండి వ్యాపారం మందంగా నుండూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25¾	25¾
వాయిదా	25¾	25¾

బంగారు

మన్నికమైన బంగారుకడ్డీలు టన్ను 1-కి హాజరు పౌ. 8-12-3 పౌ 8-12-3

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, జూలై 18:

వేరుసెనగలు కొరోమాండల్ పప్పు – ఇండియా, తూర్పుకోస్తా నరుకు టన్ను 1 కి నామకం

	నిన్నటిధర	నేటి ధర
	పౌ. 32-0-0	పౌ. 32-0-0

డిటో పశ్చిమకోస్తా నరుకు టన్ను 1 కి నామకం

	పౌ. 32-0-0	పౌ 32-0-0.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జూలై 18

న్యూయార్కు దూది. కోటేషన్లు 22 97/22.97 శనివారం 22.99 / 22.99 ఆదివారం 22 96 / 22 96 మార్చి 22.98 / 22.98 మే 22 97/ 22 97 జూలై 22.75/22.75 అక్టోబరు 22.22/ 22.22 డిసెంబరు 22.22 / 22.22 ఎగుమతి ... ... — —

ఒడింగ్ హాజరు	23.40
అక్టోబరు (గరిష్ఠధర)	22.97
కనిష్ఠధర)	22 82

అక్టోబరు డాయిదా ధరలు

సరాసరి	22 88
[illegible]	23 03
నేటి [illegible]	22 97
నిన్న ..	22 81

సౌందర్యము యొక్క రెండు తరాలు

వారిద్దరికి 20 సంవత్సరములు చేడా! గాని, ఆ తల్లియొక్క సౌందర్యము, పదహారు సంవత్సరముల వయస్సుగల కుమార్తెకువలె వున్నది. తల్లి తన చిన్నతనమునుంచి—తన తల్లియొక్క సలహాను పొంది—చర్మ సౌందర్యమును, వియర్సు సబ్బులోను నిర్మలమైన నీటితోను కాపాడుకొను చున్నది. ఈ రోజున సౌందర్యవతియగు తన కుమార్తె ఇదే చేస్తోంది. గాన ఆమె శరీర కాంతి, తన తల్లి శరీర కాంతివలె వుండును.

ఇండియాలో నలభై సంవత్సరములనుంచి అందమైన స్త్రీలు ప్రత్యేకముగా వియర్సునే వాడుచున్నారు. దీని పరిమళము, మృదువైన నురుగు దీనికి సబ్బులలో ప్రాముఖ్యత నిచ్చినవి.

వియర్సు సబ్బు

శాశ్వతముగా సౌందర్యమును కాపాడుటకు

TG. 38-172 FL

A & F PEARS, ISLEWORTH, ENGLAND

SUNSHINE

గ్లిసరిన్

సన్‌షైన్ గ్లాక్సో

బిడ్డలను బలిష్టముగ చేయును

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:
హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్,
బొంబాయి కలకత్తా మద్రాసు లాహోరు

శిశురక్షణవిధులు గురించిన పుస్తకము 4 అణాల స్టాంపులకు పంపబడును. పేరు, అడ్రసు విడి అక్షరములతో దినపత్రికలోకి వ్రాయుడు. హెచ్. జే. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్,, పోస్టుబాక్సు నెం. 202, బొంబాయి.

ఏజంటే మీ సలహాదారుడు

ఏ వృత్తి వ్యాపారములో నైనను అనుభవజ్ఞులైన వారిసలహా తీసుకొన్న, కోర్టువారి వ్యవహారాలకు అవసరత యుండదు. ఇన్‌షూరెన్సు ఏజంటు యొక్క బాధ్యతకూడా తన వృత్తిలో తటస్థపడుగానే యుండును- ఏమూచేయువారికి జీవితములోని అపాయములనుండి రక్షణపొందు విషయము, వృద్ధాప్యములో డబ్బుయొక్క దారత లేకుండ చేయుటము తన అనుభవమునుబట్టి సలహా ఇవ్వవలెను.

మీ ఏజంట్లకు ఇన్‌షూరెన్సువద్దతిలో ఉత్తమ శిక్షణ యొసగుచున్నాము. వారు యెక్కువ అనుభవము గలవారై మీకు ఏవిధమైన పాలిసీ శ్రేయోదాయకమో చక్కగా బోధపరుచగలరు.

యోగ్యతగలవారికి మాత్రమే దాన్ని ఏజంట్లు పనులు కాగోయున్నవి. అభిలాషగలవారుదగ్గరగా నుండు మీ ఆఫీసుకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును. సురాత్రమల్ నగర్‌మల్ వారిదగ్గులు తళిక్షణ శాలయొక్క పరీక్షహారములను నడిపించుచున్నారు.



ది జనరల్
అష్యూరెన్సు సొసైటి లిమిటెడ్
హెడ్ ఆఫీసు అజ్మీర్

ధారవదేశమునం దంతట ఆఫీసులున్నవి. కలకత్తా ఆఫీసు. 8-9, కాలేజ్ స్క్వేయర్.

కుష్ఠు వ్యాధి

ఐదు మాసములలోనే మంచి గుణము యిచ్చినది

ఇపుడు సంపూర్ణమైన ఆరోగ్యము చేకూరినది

భ్రమరమారి లేహ్యము నిజముగా అమరమహౌషధము

కాలుమారిన కొలది, పాతనమ్మకాలు గూడ నూరుకుంటవి. కుష్ఠువ్యాధి నివారణ అయ్యే వ్యాధికాదని జనసామాన్యములో ఒక ప్రతీతి వుండేది. అనేకమందికి గడ్డు వ్యాధులుగూడ నయమై తిరిగి వారు మామూలు ఆరోగ్యం పొందివున్నారు. నెల్లూరునుండి ఒకరు వ్రాసిన యీక్రిందిజాబు చదువుడు.

"నేను భ్రమరమారి లేహ్యము, తైలము అయిదుమాసము లుపయోగించితిని. నాకు అద్భుతమైన గుణము కనిపించినది. యిపుడు సంపూర్ణారోగ్యముగా నున్నాను.
భ్రమరమారి దివ్యౌషధములు దేవదత్త అమర మహౌషధము లని చెప్పుటకు ఎట్టి సందేహము లేదు.

(సం.) యమ్. దాలయ్య, నెల్లూరు

కుష్ఠువ్యాధితో బాధపడుచున్నవారు, వారి వ్యాధిలక్షణము లన్నియు పూర్తిగా తెలుపుచు దినవ చిరునామాకు వ్రాసినచో, తగిన సలహాయున్ను ఔషధమున్ను పంపబడును.

రాజవైద్య బి. యస్. రావుగారి
భంజాం ఆయుర్వేదిక్ ఫార్మసీ
బరంపురం.

అందరికీ ఉచితము

మా లంచన్ న్యూ గోల్డు వ్యాప్తిపరచుటకుగాను, ప్రస్తుతము 4 జతలు ఫ్యాన్సీ గాజులు, బొంబాయి ఫ్యాషన్ ఒకవుంగరం, లాకెటుతో ఒక గొలుసు, ఒక జత చెవుల పోగులు కలిగిన ఒక సెట్టు, అన్ని మంచి డిజైనులు కలవి ఈ కన్సెషన్ తీసివేయకముందే వ్రాసికొనువారికి యిచ్చుటకు నిశ్చయించుకున్నాను. ఈ బంగారం, గీటు రాతిమీద అసలు బంగారానకు సమానంగా గీయును. అసలు బంగారంతో దీన్ని కలుపవచ్చును. సచిత్రమైన కాటలాగు, వివరములు వుచితముగా ఆశాభంగము చెందకుండా యిపుడే వ్రాసికొనుడు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయవలెను. 1 (2-150)

L. C. COMPANY.
P B 165, (A P. M) Lahore.

విద్వాన్ పైడిపాటి సుబ్బారావు శాస్త్రిగారి
ఉషా సుందరి

నాటకంలో ఉష, చిత్రలేఖ పాత్రలు చదివినవారు నటీమణులు కావలెను. రాహుమనుబట్టి వేతనము, ఫోటో వివరాలతో వ్రాయుడు—పైడిపాటి అప్పన్న, బ్రాహ్మణవీధి—బెజవాడ.



లివర్ వ్యాధి కుదుర్చుటకు సాధనమైనది

పసిపిల్లల లివర్‌వ్యాధి మాని భయపడవలసిన దినములు గడిచినవి. ఈ వ్యాధి బాగా దురదని పక్షములో, అమూల్యమైన యొకజీవితాన్ని కాపాడ వచ్చును.

అనుమానించవలసిన లక్షణములు.

అప్పుడప్పుడు జ్వరము రగుట. మలబద్ధకము లేక విరోచనములు లేవాపాంతులుగుట. ఆకలి లేకపోవుట, కడుపు పెద్దదగుట, చురుకుగానుండక చిరచిరలాడుట.

ప్రారంభములోనే జాగ్రత్త పడవలెను. అశ్రద్ధ చేసినా, సరియైన చికిత్సలోపించినా అపాయము కలుగును.

మన మాట
లివర్ మ్యూర్

పసిపిల్లలలివర్ & స్ప్లీను వ్యాధులకు చిట్కాలు, చుండ్రులపాములకు బొరకను.

జమ్మి చెంగల్రాయుడయ్య & సన్స్,
మైలాపూరు—మద్రాసు.

బ్రాంచీలు—బొంబాయి—కలకత్తా—లక్నో—కరాచీ—సికింద్రాబాదు—విజయనగరం.

2, 31 7L

సిమ్లాసభ విఫలమైనందుకు విచారింపబనిలేదు

వేవెల్ పథకంపై డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ సమ్మెటపోట్లు

కలకత్తా, జూలై 17 · ఆ.భా. హిందూ మహాసభాధ్యక్షులగు డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీగారు నేడొక ప్రకటన గావించుచు సిమ్లాసభ భగ్నమైనందులకు యెవ్వరు విచారింపనవసరము లేదనిన్నీ, నిరుత్సాహపడనవసరము లేదనిన్నీ చెప్పుచున్నారు.



జిన్నాగారు దినదినము పెచ్చించుచున్న కోర్కెలు యితరులకు అనంగీకారముగా నుండుటవల్లను, ముస్లిములీగు సహకారము, అంగీకారము లేనిది తాత్కాలిక పరిస్కారము గావింప రాజప్రతినిధి సంసిద్ధుడుగా లేకపోవుటవల్లను సభ భగ్నమయ్యెనని ముఖర్జీగారు తలచుచున్నారు.

వివరములు

డాక్టరు ముఖర్జీగారి ప్రకటనలో ఈ క్రింది విశేషములు కలవు · అవసరమైన యెడల లీగు తోడ్పాటు లేకుండానే ఈ మారు బ్రిటిషు ప్రభుత్వమువారు భారతదేశముతో పరిస్కారము చేసికొందురని తలచినవారనేకులుండిరి. అధికారము భారతీయులకు సంక్రమింపజేసి బ్రిటిషు ప్రభుత్వము భారతదేశమును వదలిపెట్టి నెళ్ల నిర్ణయించుకొన్నప్పుడే యిది సాధ్యమగునని నేనెల్లప్పుడు వాదించుచుంటిని. హిందూ-మహమ్మదీయ విభేదములు భారత రాజకీయాభివృద్ధికి ఆటంకముగా నున్నవను సాకును బ్రిటిషు ప్రభుత్వమువారు చెప్పుచున్నారు. జిన్నాను వదలిపేసి యితర పక్షములతో తాత్కాలిక పరిస్కారము చేసికొన్న యెడల భారతదేశ స్వాతంత్ర్య ప్రతిపత్తిపై ఆధారపడు అంత్యపరిస్కారమును ఆలస్యము చేయుటకు బ్రిటిషు ప్రభుత్వమువారికి యెట్టి సాకువుండజాలదు.

అధికార మొసంగుటలేదు

బ్రిటిషు ప్రభుత్వమువారు రాజప్రతినిధి వీళ్లకు అధికారమును తాత్కాలికముగా జిన్నాగారికి సంక్రమింపజేయుటవల్ల ప్రభుత్వమువారి నిజోద్దేశ్యములు నెల్లడియగుచున్నవి. వేవెలు పథకము భారతీయులకు యెట్టి అధికారమును సంక్రమింపజేయలేదు. ఐనప్పటికి అది భారతదేశమున కొనంగబడిన ఒక గొప్ప వరమని బ్రిటిషు ఎన్నికల సమయమున ప్రపంచమంతట చాటిరి. ఈ రాగమునకు భారతీయులలో అనేక పక్షములవారు ప్రక్కతాళము వేయునట్లు చేసిరి. కాంగ్రెసువారు తమ సంపూర్ణ స్వాతంత్ర్యాదర్శమును తగ్గించుకొనవలసిన వారైరి. మత తత్వముపై ఆధారపడు రాజకీయ వ్యవస్థను బలవంతంగా భారతదేశం నెత్తిపై జుట్టిరి. భారతదేశమును బుద్ధిపూర్వకముగా యింత అవమానము పాలొనరించిరి. ఉపద్రవకరమైన ఈ ఎత్తును నిర్భయముగా ప్రతిఘటించినది ఒక్క హిందూమహాసభ మాత్రమే.

నిస్సహాయపల్లి మనము నీతి నేర్చుకొనవలెను. సభ విఫలమైనందుకు సంతోషముగాని, నిరుత్సాహముగాని యెంతమాత్రము అవసరములేదు. వేవెల్ పథకము మనకట్టి అధికారము యివ్వలేదనియు, అది విఫలమగునని దాని నొసట వ్రాసియుండెననియు చెప్ప ధైర్యము మనకు వుండుగాక!

వేవెల్ ప్రభువు ప్రతిపాదనల ననుసరించి యేర్పడు ప్రభుత్వము మిశ్ర ప్రభుత్వముగావుండును. దానియందలి వ్యక్తులు, పక్షములు భిన్నభిన్న ఆశయములు కలవారై యుందురు. ఈ ప్రభుత్వము నియంతయను రాజప్రతినిధి క్రింద పని చేయవలసి యుండును. భారతదేశముయొక్క ప్రస్తుత రాజకీయ, ఆర్థిక క్లిష్టస్థితిలో, దేశసేవ చేయుటకు యింతకంటె అధ్వాన్నమైన యేర్పాటు మరియొకటి యుండజాలదు.

కాంగ్రెసుకు సలహా

కాంగ్రెసువారు యితరులగు సంతృప్తిపరచు పద్ధతిని మార్చుకొనవలెను. వారి స్థానమును, సమానత్వమునకును ప్రతికూలముగా నున్నట్లు నిర్ద్వంద్వముగా ప్రకటింపవలెను. కాంగ్రెస్ కోర్కె ప్రజాసత్తాక ప్రభుత్వ సూత్రములపై ఆధారపడవలెను. మైనారిటీలన్నిటికి వారు సంపూర్ణరక్షణ యొసంగవచ్చును. భారతదేశము స్వతంత్రము, ఏకముగా నుండవలెనని వారు కోరవలెను, అన్ని జాతులకు, మతములకు సమాన రాజకీయ ప్రతిపత్తి లభించు వ్యవస్థ యేర్పడవలెనని వారు కోరవలెను. హిందూ మహాసభ ఆశయము గూడ యిదియే.

అన్ని పక్షములు ఏకముకావలెను

సమానాశయములుగల అన్ని రాజకీయ పక్షములు యిప్పుడు యేకమై, దేశమునందలి అభివృద్ధి నిరోధకులను ప్రతిఘటింపవలెను. ప్రధాన సమస్యలపై కృత్రిమములను రాజీలు చేసికొను ప్రయత్నము ఆత్మనాశకరముగా పరిణమించును. పార్టీ విషయతలేకుండా జాలీయశక్తులు కన్నిటిని సమము కలియదీసికొని రాగలిగినయెడల అంతశ్శత్రువులను, బహిశ్శత్రువులను ప్రతిఘటించి పోరగలుగుదుము. ఒకే విధముగా తలచువారందరి మధ్య పరస్పర సహకార భావము రేపే ప్రారంభమైనయెడల సిమ్లా సభ వ్యర్థంగా విఫలమైనదికాదు. భారతదేశ పారతంత్ర్య విముక్తి ఏ రాజప్రతినిధి నాయకత్వమునను చేకూరదని నిర్భయముగా ప్రకటించు ధైర్యము మనకు వుండుగాక! బ్రిటన్ భారతదేశములమధ్య యేర్పడిన ఆర్థికసంఘర్షణ బ్రిటిష్‌వారి రాజకీయాధికారముకంటెగూడ అనర్థదాయకమైనది. భారతప్రజల దారిద్ర్యము, గుర్తర్హ యేనాగరిక ప్రభుత్వమున కైనను అవమానము కలిగించునవిగా వున్నవి. నేడు దుర్భర దారిద్ర్యములోను, దుర్దశలోను మునిగియున్న కోటానుకోట్ల యితరుల శవములపై భారతదేశమునందలి బ్రిటిష్ పరిపాలనయొక్క మృత్యులేఖ, చరమశ్లోకం, తుడిచివేయ వీలులేని శిరాతో వ్రాయబడుచున్నది. దేశరక్షణ నిబంధనలేవియు దానిని నిషేధింపజాలవు.

అవకాశము, అధికారము యిచ్చిన యెడల ప్రజాప్రతినిధులు తమ దేశీయులకు సేవచేయవచ్చును. సరిగా సేవచేయుదురు. కాని ప్రజలపాపుకులను అమ్మివేయు ఎత్తులో బట్లుగానుండుటకు వారు ధైర్యముగా నిరాకరింపవలెను. భారతప్రజలపై సామ్రాజ్యం పట్టుబిగించు ప్రయత్నములకు వారెంతమాత్రము అంగీకరింపరాదు. (అ. ప్రె.)

మాజీ టెక్సటైలు కంట్రోలు ఆఫీసరుకు బైలు నిరాకరణ

చిత్తూరు, జులై 16: యుద్ధనిధికై వసూలుచేసిన ధనము నపహరించినట్లును, లంచములు తీసికొనినట్లున్న నిర్ధారణచేసి పోలీసువారు మొన్నటి సాయంకాలము అరెస్టు చేసిన చిత్తూరు మాజీ టెక్సటైలు కంట్రోలు ఆఫీసరు శ్రీ సి. సుబ్రహ్మణ్య మొదలియారి కరప్పన, రావుసాహెబు శ్రీ వెంకటరమణయ్యరు అడ్వొకేటుగారు చిత్తూరు డిస్ట్రిక్టు మాజిస్ట్రేటు శ్రీ కె. ఆర్. వెంకట్రామయ్యరుగారి కోర్టులో యీ దినము బైలు పిటిషన్ దాఖలుచేసి, ముద్దాయిని సరి అయినకారణములు, ఆధారములు లేకనే కష్టడిలో పెట్టుకొనుట బాగుగా లేదనియు, తగు జామీనుల మీదట విడుచుట న్యాయమనిన్నీ వాదించిరి.

ఏమిన్ని తెలియని యిట్టి పరిస్థితులలో బైలు పిటిషను త్రోసివేయుచున్నానని యుత్తరువుచేయుచు, మరియొక దఫా యోచించెదననిరి.

శ్రీ డి. ఎస్. రెడ్డిపై కేసు

ప్రభుత్వమువారు ఎత్తివేసుకొనిరి

విజయవాడ, జూలై 17 బ్రాహ్మణ కాంగ్రెసువారు యిబ్బందులనుగూర్చి విచారించుటకు కిసాన్ నాయకులగు శ్రీ డి. ఎస్. రెడ్డిగారు ఈనెల 9 వ తేదీన బాగు వచ్చినగా టెక్కలి సర్కిల్ ఇన్‌స్పెక్టరు వారిని అరెస్టుచేసి యుండిరి. అరెస్టుకు కారణమేమనగా యదుగగా పూరీ సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు యెదుట హాజరుపెట్టుట కతనిపై వారంటు జారీచేయబడెనని రెడ్డిగారితో నన్నారు. రెడ్డిగారు సదరు కోర్టువారి యెదుట హాజరుకాగా 'మీపై కేసు ఎత్తివేసికొనబడెను. మీరు స్వేచ్ఛదుచు' అని కోర్టువారు చెప్పిరి. (అ. ప్రె.)

విద్యార్థికాంగ్రెస్ అధ్యక్షుని విడుదల

అసమ్మతిసభలు అవసరంలేదు

గుంటూరు, జూలై 17 "జూలై 11వ తేదీన ప్రాణాలతోనున్నారని నిశ్చయించి మాట్లాడినారు. అ. భా. విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షులను శ్రీ పట్టాభిగారిని అరెస్టుచేసిన మరునాడే విడుదలచేసిరనిన్నీ అసమ్మతి సభలు అవసరం లేదనిన్నీ వారు నాతో చెప్పిరి." అని ఆంధ్రవిద్యార్థి కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. ఎన్. పంతులు, కృష్ణాగారు మాకు లేఖరూపకముగా నిచ్చుచున్నారు.

కాకినాడ ప్రాంతీయ సహకార సభ

కాకినాడ, జులై 15: కాకినాడ కో-ఆపరేటివ్ సెంట్రలుబ్యాంకువారి యాజమాన్యమున, కాకినాడప్రాంతీయ సహకార మహాసభ డాక్టరు పొలంకోడేటి గురుమూర్తిగారి అధ్యక్షతన అన్నదానసమాజములో యీ ఉదయం జరిగినది. జిల్లాలోని అన్ని తాలూకాలనుంచి సహకారసభ్యులు, ప్రతినిధులు, ప్రేక్షకులు వచ్చారు.

ప్రార్థనానంతరం గరిమెళ్ల సత్యలింగ నరసింహారావుగారు సహకారపతాకము నెగురవేశారు. జాతి, మత, కులవివక్షతలకు తావివ్వకుండా సహకారసభ్యులందరు పని చేసిన ప్రజోపయోగముగా నుండునన్నారు.

బ్యాంకుఅధ్యక్షులు పైందా వెంకట నారాయణగారు ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసం చేస్తూ సహకారోద్యమచరిత్ర సింహావలోకనముగావించి దేశసౌభాగ్యమున కీఉద్యమము తోడ్పడగలదన్నారు.

సభాప్రారంభోత్సవము జరిపిన బిక్కిన వెంకటరత్నం చౌదరిగారు గ్రామాలలో ఐకమత్యము నెలకొనవలెననీ, గాంధిమహాత్ముని ప్రణాళిక ననుసరించి గ్రామాలను స్వయంపోషకంగా తరిబీసు చెయ్యాలనీ, గ్రామపరిశ్రమల నభివృద్ధి చెయ్యాలనీ పోత్సహించారు.

సభాధ్యక్షులు గురుమూర్తిగారు వేదరికమున, అనారోగ్యమును, నిర్వ్యాపారతను పోగొట్టుటకు ప్రయత్నించాలన్నారు. ఉద్యోగస్థుల లంచగొండితనము, వ్యాపారస్థుల దోపిడి లాభాలు తీయడం అరికట్టాలన్నారు. సామ్రాజ్యకాంక్ష తగ్గిన కాని యుద్ధాలు ఆగవు, యుద్ధాలు ఆగినగాని ప్రపంచశాంతి చేకూరదన్నారు. భారతదేశంలో ఏర్పడిన ఆహారపరిస్థితులనుగురించి చెప్పి యుద్ధాని కయ్యే ఖర్చు ప్రజాసౌకర్యమునకు వినియోగించిన దేశం ఎంతో సుఖిక్షంగా వుండేదని తెలిపారు. సహకార బ్యాంకులకు ఎగ్జిక్యుటివ్ ఆఫీసరులు అవసరము. బ్యాంకువారు సమర్థతతో నిర్వహించుకొని కార్యకలాపము జరిపినయెడల ఎగ్జిక్యుటివ్ ఆఫీసరులను ప్రభుత్వమువారెట్లు నియమించగలరు? సహకారసంఘాలు ధనాఢ్యుల హస్తగతమయి పోవుట ప్రశంసనీయముకాదు. స్టోర్సు ఉద్యమావశ్యకత, దాన్ని పెంపొందించవలసిన అగత్యము నిరూపించి జీవితవిధానంలో సహకారతత్వం యిమిడింప చేసుకోవాలని గురుమూర్తిగారు చెప్పారు.

పిమ్మట నరసింహారావు సత్యనారాయణగారు ఉపన్యసించారు.

ప్రతినిధులకు, ప్రేక్షకులకు, అతిథులకు ఆహ్వానసంఘంవారు అల్పాహారము ఉదయము, విందు మధ్యాహ్నము ఏర్పాటుచేశారు.

బెజవాడలో పత్రికా ప్రదర్శనము

బెజవాడ, జూలై 18 ఆంధ్రజేశ న్యూస్ సర్వీస్ వారి ఆధ్వర్యము కింద ఆల్ ఇండియా న్యూస్ పేపరు జర్నల్స్ ప్రదర్శనము జరిగింది. బెజవాడ మున్సిపల్ చైర్మన్ డాక్టరు డి. గోవిందరాజులు నాయుడుగారు ప్రదర్శనారంభము చేసినారు. కో-ఆపరేటివ్ సొసయిటీల డిప్యూటీ రిజిస్ట్రారు మృత్యుంజయశాస్త్రిగారు అధ్యక్షత వహించినారు.

రావుబహదూర్ శ్రీ లక్కరాజు లక్కరాజుగారు వివిధ పత్రికాధిపతులు పంపించిన సందేశాలను చదివినారు. శ్రీ ఈశ్వర పింగళిరావుగారు స్వాగతోపన్యాసము చెప్పినారు. సుధ పత్రికా సంపాదకులు వల్లపల్లి రంగారావుగారు ప్రదర్శనోద్దేశాలు గురించి ముచ్చటించినారు.

సంజీవరాయ నిధి

మార్కాపురం, జూలై 17. డిస్ట్రిక్టు మున్సిఫ్ వై. వేంకటేశ్వరరావుగారి అధ్యక్షతన నిన్న జరిగిన బహిరంగ సభలో సంజీవరాయలుగారు తమ గణితశాస్త్రపాండిత్యమును సభవారికి తెలియజేసి మెప్పు పొందారు. వీరికి ప్రాగ్దుటూరు, పుట్టంగలు. గణితశాస్త్రమున వీరి ప్రతిభా విశేషము అద్భుతము. వీరిని పాశ్చాత్య దేశములకు పంపి వీరి ప్రజ్ఞను బయలుపరచేయగలిగి తులతూగిన సుజనులయి వారికి ద్రవ్య సహాయము చేయాలని సభాధ్యక్షులు, ఎ. వేంకట్రావుగారును ఉపన్యసించారు. అన్నము రామసోమసుందరుగారి వందన వాచకంతో సభ ముగిసినది

హిట్లరు అర్జంటైనాలో దిగలేదు

గోథెన్బర్గ్, జూలై 18· హిట్లరుగారు అతని ప్రధాన అనుచరులు ఇవాళ్ల అర్జంటైనా దక్షిణ అమెరికాలోని బ్యూనోస్ ఐరిస్‌లో దిగినారనే వార్త అసత్యమని అర్జంటైనా విదేశాంగ మంత్రియగు సెనాన్ ఫుంగారు తెలియజేశారు నున్నారు

బర్లిన్లు జనాంగ్రామ మంతి [illegible] అర్జంటైనా [illegible] ఎడ్వర్డ్ [illegible] పత్రికా విలేకరి నిన్న రాంబిల్లో నుంచి రాంతిదాగారు పంపిన.

ఒక వ్యాపారము చేయు భాగ్యము కలిగిన అనేకమంది మనుష్యులకు ఇట్లు చెప్పవలసిన వారై:—



మూలధనము లేక పోవుటవలన, అనుభవము, సామర్థ్యము వృద్ధియగును సమర్థుడగు ఒక మనిషి ధనాభావమువలన పనివారిమీద యజమానిగా ఉండుటకు బదులు వారు ఒక పనిమనిషిగా ఉండవలసినవాడగుచున్నాడు. ఇట్టి సంఘటన ఏ మనిషికైనను సంతపించగల గొప్ప ఆశాభంగము. అయినను తెలివిగలట్టియు తన భావి జీవితమునకు డబ్బును కూడబెట్టుకొనునట్టియు మనిషికి అట్టి ఇక్కట్టు సామాన్యముగా రాదు. ఆయనకు తగిన ఉపాయములున్నవి. తన సామర్థ్యమును అనుభవమును తగిన విధముగా ఉపయోగించుకొనును.

కొద్ది మొత్తములనుదాచుకొనకలిగేవారు రూ 5 లకు ఒక సర్టిఫికెట్టును కొనవచ్చును. లేక ఒక్కొక్కటి అ 4, ఆ. 8, రూ. 1 వంతున సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. సర్టిఫికెట్లును, స్టాంపులును గవర్నమెంటువారిచే నియమింపబడిన అధికారము పొందిన ఏ ఏజెంటువద్దనైన లేక సేవింగ్సు బ్యాంకులలోను పోస్టాఫీసులలోనుదొరుకును.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో

☆ ప్రతి రూ. 10లు 12 సంవత్సరముల తర్వాత రూ. 15లు అగును.

☆ నూటికి 4½ వంతుల చొప్పున సాధారణ వడ్డీ లభించును. దీనిమీద ఇన్‌కమ్‌టాక్సు లేదు.

☆ మూడు సంవత్సరములైన తరువాత చేసిన వడ్డీలో డబ్బును తీసుకొనవచ్చును. (రూ. 5ల సర్టిఫికెట్టుకు 18 నెలలు)

ఇప్పటినుండి పండ్రెండు సంవత్సరముల తర్వాత మీరును ఇట్టి సంతోషకరమైన స్థితిలోనుండ కోరెదరా? మీరు దాచుకొనదలచు పైకమును నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో దాచుకొనుటకు నేడే మీరు నిశ్చయించుకొనిన యెడల మీకు మీ ద్రవ్యము భద్రముగా నుండుటయేగాక పర్కని వడ్డికూడ రాగలదు. మీరు లెవిలేటలలో ప్రవర్తించి మీ భావికాలమును భద్రపరచుకొనుడు.

AAA 129



ఇండియాను సహాయపడండి

అది ఎల్లాగ అంటే ఈ విధంగా!

మీ స్వంత వస్తువును, లేదా మీరు ఉపయోగించేదానిని సాధ్యమైనంత ఎక్కువ కాలం వచ్చేటట్టు చెయ్యండి. క్లిష్టంగా వుండడం ఫేషన్ అయిపోవడమే కాకుండా, అది గౌరవకరంగా కూడ ఉంది. సక్రమంగా జరిగే వొత్తిడిని తగ్గించడానికి మీరు సహాయపడకపోతే, ఇండియాలోని పేద ప్రజలు అష్ట కష్టాల పాలవుతారు.
స్వదేశీయంగా చూచుకుంటే కూడ, ప్రతినిత్యం క్లిష్టంగా వుండడం ప్రతినిత్యం కొద్ది డబ్బును ఆదా చేసుకొనడం అన్న మాట. ఇప్పుడు మీరు మిగల్చుకొనే రూపాయలు త్వరగా పెద్ద మొత్తంగా కాగలవు.



1. అవసరం లేనప్పుడు ధీపాలను ఉపయోగించవద్దు. ఫ్యాన్లను ఉపయోగించవద్దు.

2. పైపులలో నీటిని జాగ్రత్తగా వాడండి. అదనపు ఖాళీలు యిచ్చుకొనడ మెందుకు?



3. ఎయిచగల బదులుగుడ్డలు యివ్వవద్దు.



4. ప్రయాణాలు మాని డబ్బుకూడ పెట్టండి.

5. పిండాన్ చార్లిల బదులు లోపలు పొగ్రలను ఉపయోగించండి.

6. సంవత్సరానికి ఒక్కసారి కొత్త బట్టలు కొనవద్దు.

ఇండియా ప్రభుత్వపు సమాచారం, బ్రాడ్ కాస్టింగు శాఖవారి ప్రకటన.

AAA 5

ధూళిపూడి

ధూళిపూడి (గుంటూరు [illegible]) జి. బి. హైస్కూలులోని విద్యార్థి కాంగ్రెస్ సర్వసమావేశం 10 వ కాంతారావు సూరి శాస్త్రిగారి అ[illegible] జరిగింది. మయి [illegible] వెంకటనా[illegible] [illegible] గారు, వెనిగళ్ల [illegible] కార్యదర్శిగాను, మరి 3 గురు సభ్యులు గను కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

సుప్రసిద్ధ పిఠాపుర వైద్యము

శ్రీ ధన్వంతరీ ఆయుర్వేద ఔషధాలయం నందు, నీరు, పాండు, దగ్గులు, అతిమూత్రం, కాళ్లచచ్చులు, స్త్రీల కునుమవ్యాధులు, మేహ మచ్చలు వీటికి ప్రత్యేక చికిత్సచేయుదుము.

డా॥ రాపర్తి గంగారాయుడు & సన్స్.

బ్రాంచెస్: శ్రీరామ వైద్య సత్రం, గుంటూరు. గాంధిచౌకు, తెనాలి.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్త్‌బీచిరోడ్, మదరాసు.

లోకల్ ఆఫీసులు:

థియోప్లనేస్. ట్రిప్లికేన్. మైలాపూరు. త్యాగరాయనగర్. మౌంటురోడ్డు. పరశువాకం. లాండాయిలోను. పర్వాను ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్య పైనన్నలాల్లో బ్రాంచీలు సబ్‌ఆఫీసులు కలవు.

జారీచేసి, చందా వేయబడిన

మూలధనము రు.	60,00,000
చెల్లించినమూలధనము ..	33,61,250
రిజర్వుఫండు ..	33,62,500
30-6-45 తేదికి డిపాజిట్లు	12½ కోట్లు

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును

వివరములకు బ్యాంకు యే ఆఫీసునైనప్రాని తెలిసికొనవచ్చును.

ఎస్. గోపాల అయ్యర్,
శెక్రటరి

B.N. 101.

ప్రకాశంగారు

(1-వ పేజీ తరువాయి)

సంతోషించినాను. నేను జయిలునుంచి వచ్చినతరువాత నాకు అనేక భాషాలలో మార్పులు వచ్చినవి. విద్యార్థులు ఇంత క్రమశిక్షణగులో ప్రవర్తించినందుకు నేను ఎంతో సంతోషపడుచున్నాను. ప్రతి పిల్లవాణికిన్ని .ప్రతి ఆడపిల్లకున్నూ ఈ దేశములో మిలిటరీ ట్రయినింగ్ యివ్వవలెనని నా అభిప్రాయము. ఇందుకు నాచేతనయిన ప్రయత్నము అంతా చేస్తాను.

నాకు కమ్యునిష్టులు నేను ఈమధ్య చేసిన ప్రకటనను గురించి ఒక ఉత్తరము వ్రాసినారు. ఆ ఉత్తరములో దస్కతు లేదు. అందువల్ల దానికి సమాధానము నెప్పను."

శ్రీ ప్రకాశంపంతులుగారికి తెనాలిలో స్వాగతము

తెనాలి, జూలై 18: శ్రీ ప్రకాశము పంతులుగారు బెజవాడపోయే సమయములో తెనాలి రైలుస్టేషనులో ఘనమైన స్వాగతము చెప్పినారు. అయిదువందల మంది వలంటీర్లు పెద్దలూ అన్నిఏర్పాట్లు చక్కగా చేసినారు. కాంగ్రెసు ముఖ్యులు శ్రీ కట్లూరు చంద్రమౌళి, యం. డి. ఇసాక్ యిల్ భావయ్యచౌదరిగారలు స్వాగతములో పాల్గొన్నారు.

ప్రకాశముపంతులు ప్రజలను ప్రశాంతముగా ఉండవలసింది అనిన్నీ, నిన్నటి సమావేశము భగ్నము కావడానికి కాంగ్రెసువారు కారకులు కారనిన్నీ చెప్పినారు.

సర్దార్ పటేల్

బొంబాయి, జూలై 18. కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులగు సర్దార్ వల్లభాయ్‌పటేల్ గారు నేడు న్యూఢిల్లీ ఎండియ్యాటికి విమానములో వచ్చిరి. (అ.ప్రె)

రాజెన్‌బాబు — పండిట్ నెహ్రూలూ, శంకర్రావు దేవ్, కార్యవర్గం ఆఖరు సమావేశంలో పాల్గొంటున్న దృశ్యం.



సిమ్లాలో పండిట్ నెహ్రూ, మౌలానా ఆజాద్ హబీబ్ ఉర్ రహమాన్‌తో సంభాషిస్తున్నారు.

సిమ్లాలో గాంధిజీ ప్రార్థనలు: సర్దార్ పటేలు, గాంధిజీ ప్రక్కను వేదిక మీద కూర్చొని ఉన్నారు.



బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రారంభోత్సవం: మాచవరం ప్రాంతాన పరిశోధక ఫారమూర్తి అప్వయిజర్ రామమూర్తి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. వి. నాథ్, గుం. జి. బో. అధ్యక్షులు కృష్ణయ్యచౌదరిగార్లూ వీరికి అపట స్వాగత మొసంగిన జాస్తి వెంకట సుబ్బయ్యగారు.

శొంఠి రామమూర్తిగారికి సన్మానం

బాపట్ల పంచాయితీ బోర్డువారి ప్రశంస

పోలవరం, మాచ్‌ఖండ్ ప్రాజక్టులవల్ల కలిగే మేలు

బాపట్ల, జూలై 17: "పోలవరం ప్రాజక్టు నిర్మాణానికి అంచనాలు మొదలైన పనులు చురుకుగా సాగుతున్నవి. ప్రాజక్టు పూర్తయితే వచ్చేటికి అటు విశాఖపట్నానికనును ఇటు బాపట్ల వరకుకూడా నీరు సమృద్ధిగా లభించి, వేలాది ఎకరాలకు సాగువసతులు ఏర్పడు" నని శొంఠి రామమూర్తిగారు నిన్న సాయంత్రం బాపట్ల పంచాయితీ బోర్డువారి సన్మాన పత్రానికి బదులు చెబుతూ తెలిపారు.

పూల తోరణాలతో అలంకరించిన వేదికవద్దకు రామమూర్తిగారిని తీసికొని వచ్చి పంచాయితీబోర్డు అధ్యక్షుడు రావు బదలవాడి సుబ్బారావుగారు పంచి భరిణలో సన్మానపత్రం సమర్పించారు. తుంగభద్రప్రాజక్టు, బాపట్ల వ్యవసాయకళాశాల స్థాపనకు పనులకై రామమూర్తిగారు చేసిన కృషిని సన్మానపత్రంలో ప్రశంసించారు.

రామమూర్తిగారు బదులు చెబుతూ పోలవరం ప్రాజక్టు అలా ఉండగా ముచికుంద ప్రాజక్టువల్ల పైకారాంబానిపల్ల చెట్టింపు విద్యుచ్ఛక్తి లభిస్తుందనీ యీపని కూడా జరుగుతున్నదనీ అన్నారు. దక్షిణంగా ఏటిపర్లు, విగ్యచ్ఛక్తి వసతులు లభిస్తే పైనా జపానులలోలాగా ప్రజలు సక్రమ కృషిచేసి ఫలసాయం తీయవచ్చునన్నారు. ఆపైన బ్రహ్మోత్సవం వేంకట లక్ష్మీనారాయణగారు ఉపన్యసించారు.

బ్రిటిష్ ఎన్నికల పోలింగ్ సమాప్తి

లండన్, జూలై 19 బ్రిటిష్ ఎన్నికల పోలింగు నేటితో పూర్తవుతుంది. ఫలితాలు 26 న ప్రకటిస్తారు.

రెండు నియోజక స్థానాలలోమాత్రం, ఒకచోట అభ్యర్థి చనిపోవడంవల్లా, ఇంకోచోట సెలవులవల్లా పోలింగు వాయిదా పడింది. ఆ స్థానాలు ఫలితాలు ఆగస్టు 9 న ప్రకటిస్తారు.

పట్టణ వార్తలు

ఉచిత హిందీ తరగతులు ప్రారంభకులకు మహాజన సభ సుందరేశులు పార్కులో రోడ్డునందు, 20 వ తేదీ [illegible] ప్రారంభింపబడును. 6 వ తేదీ సాయంత్రం వరకు విద్యార్థులు చేర్చుకొనబడుదురు.

రా॥ బి॥ కలవల కన్నయ్యశెట్టి ధర్మముల రజతోత్సవం ఆగస్టు మాసంలో జరుగును.

మదరాసునగరంలో గుడిసాలలో నున్నవారికి కిరసనాయిలు 23, 28, 30, ఆగస్టు 4 వ తేదీతో అంతమయ్యే పరములందు ½ బుడ్డీ అధికంగా యివ్వబడును.

బోర్డు సభ్యులు

జిల్లా బోర్డులు, మునిసిపాలిటీల సభ్యులు ఉద్యోగ కాలపరిమితి 1946 నవంబరు 1 వరకు పెంచినట్లు యీ వారం గెజిటులో ప్రకటించబడెను.

వస్త్రాల ఎగుమతి

చేనేతవస్త్రాల ఎగుమతి అనుమతి పత్రాలిచ్చుటకు 1944 ఏప్రిలు-సెప్టంబరు నెలల లెక్కల నాధారంచేసుకుంటామని ప్రభుత్వంవారు సూచించిరి. చేనేతవస్త్రాల వ్యాపారం అన్నివర్తకాలలో [illegible] కలుగుచుండును. గనుక 1944 ఏప్రిలునుంచి 45 మార్చి వరకు 12 నెలల వర్తకుల లెక్కలు చూసి నిర్ణయించిన భాగుండునని ఆంధ్ర వాణిజ్య సంఘంవారు నిర్ణయించిరి.

మిలిటరీలారీ ప్రమాదం

వల్లి (25) అను స్త్రీ మీనంబాకం రైలుస్టేషనువద్ద, పచ్చయ్యప్ప నాయకరు, కల్మండపం రోడ్డునందు మిలిటరీ లారీలచే త్రోసివేయబడి జనరల ఆస్పత్రిలో చేర్చబడెను.

లయోలా కాలేజీ హాస్టలు బంట్రోతు రాత్రి ఆరుగుమీద పండుకొనియుండగా పాముకరచి చనిపోయెను.

శ్రీ షోడశనామ అఖండ సంకీర్తన సప్తాహ మహోత్సవము

మద్రాసు మహామంత్ర భజన మండలి వారి ఆధ్వర్యాన జూలైనెల 25-వ తేది మొదలు ఆగస్టు నెల 1-వ తేది వరకూ నెం. 24, నారాయణ మొదలివీధిలో కలివి రామన్న శ్రేష్ఠిగారి గృహమునందు అహోరాత్రములు అఖండషోడశ నామోచ్చారణ భజనజరుగును. రోజూ ఉదయము ప్రభాత సేవ, నగర సంకీర్తనము, శ్రీ భగవద్గీతా ఉపనిషత్ పారాయణము, షడశోపచార పూజలు; సాయంత్రము స్త్రీల భజన ఉపన్యాసములు పూజ, నగర సంకీర్తన జరుగును.

స్థానికసంస్థల రాబడి పెంచుట

ఇల్లు, భూములు మున్నగు స్థిరాస్తులు విక్రయం, దానం, తాకట్టు మున్నగునవి జరుగునపుడు రిజిస్ట్రేషను రుసుము తోబాటు మదరాసు కార్పొరేషనువారు సర్‌చార్జి కొంత పుచ్చుకుంటున్నారు. బోర్డులకు, మునిసిపాలిటీలకు ఖర్చు లెక్కువయి రాబడి తక్కువయినందున, అవి గూడ, తమ ప్రాంతాల ఆస్తిమార్పులపుడు యాన ఇండియను స్టాంపు ఆక్టుప్రకారము ఎక్కువరుసుము వసూలుచేయవచ్చు నని అధికారమిచ్చుచు, ప్రభుత్వంవారు మదరాసు లోకలుబోర్డ్సు ఆక్టు సవరణచిత్తుచట్టం ప్రకటించిరి. దానికి ఆక్షేపణలు 1945 ఆగిస్టు 18 లోగా తెలుపుకోవలెను.

రెవెన్యూ ఇన్‌స్పెక్టరు శిక్ష ఖాయంచేశారు

దెన్నపురి, జూలై 19: అలగప్పపురం స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టరు ఎస్. రామకృష్ణదాసు, పర్మిట్లులేకుండా 7 బళ్లపై 200 మిరపకాయల బస్తాలు దెన్నరాష్ట్రంలోని ఎలాటూరునుంచి తిరువాంకూరు సంస్థానంలోని షెంకోటపు పోనిచ్చి భారతరక్షణ నిబంధనలకు విరుద్ధంగా వర్తించాడని అరనిమిదా, బళ్లుస్వాధీనపరచిన 7 నరిమిదా ప్రాసిక్యూషను వారు కేసుపెట్టారు. తిరునెల్వేలి అదనపు ఫస్టుక్లాసు మేజస్ట్రేటు కేసును విచారించి రెవెన్యూ ఇన్‌స్పెక్టరు తీవ్రమైన నేరం చేశాడని 9 నెలల శిక్షనూ 500 జరిమానానూ, మిగతా 7 నరికీ నూ 100 ల చొప్పున జరిమానాను విధించాడు. రెవెన్యూ ఇన్‌స్పెక్టరు అప్పీలు పై సెషన్సుజడ్జి శిక్షను జరిమానానుగూడా ఖాయం చేశాడు.

దానిపై అతను హైకోర్టుకు అప్పీలు చేశాడు. న్యా॥ వారిపెల్లగారు అప్పీలును కొట్టేసి శిక్షను జరిమానాను ఖాయం చేశారు.

యాచన నిషేధచట్టం

విచ్చలవిడిగా యాచనను నిషేధించుచు మదరాసు సిటీ పోలీసుచట్టము సవరించి 1941 సం॥న మదరాసునగరానికి మాత్రం ఒక చట్టం చేయబడెను. జిల్లాలలో యాచన నిషేధించి శిక్షకులను వసతిగృహాలకు పంపే అధికారమిచ్చు చట్టము నొకదానిని గవర్నరుగారు యిప్పుడు మంజూరించిరి. ఇది వెంటనే అమలుజరుగును. ఏప్రాంతంలో ఎప్పుడు అమలుజరుగునో ప్రభుత్వంవారు అప్పుడప్పుడు ప్రకటింతురు. జిల్లాలలో ముష్టి గూడ నిషేధించుటకు యీచట్టమున అవకాశం గలదు.

రా జా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రా జా స్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

వెండ్రుక వత్తులు రాయల్ ఇండియన్ వైమానికదళమునకు సహాయక ఉద్యోగులు

నాన్ కమిషన్డు ఆఫీసర్లకు రాయల్ ఇండియన్ విమానదళము వారు ఒక ప్రోత్సాహమును తెలిపిరి. ఇందులో పొందగలుగు శిక్షణ, అనుభవములు భవిష్యత్తంతగు సివిల్ జీవనము గడుపుటకు లాభదాయకముగానుండును. రాయల్ ఇండియన్ విమానదళములోని సహాయక ఉద్యోగులబాధ్యత ఇది— భారత వైమానికుల యోగక్షేమములను చూచు వ్యవహారములందు కమాండింగ్ ఆఫీసరులకు సహాయపడుట. యుద్ధానంతరము రాయల్ ఇండియన్ విమానదళపు శాఖలలోనుండనవసరము లేనివారు గవర్నమెంటు ఉద్యోగమును సంపాదించుటకు అవకాశములకలవు. ఏలయనగా, సైన్యములలో పనిచేయువారి నిమిత్తము ప్రభుత్వము అనేక యుద్యోగములను కాగా యుంచుచున్నది.

యోగ్యతలు

విద్య: ఇండియన్ యూనివర్సిటీలో బి. ఏ. ప్యాసయి యుండుట కనీసపు యోగ్యత. వయస్సు: 20-38 సంవత్సరముల మధ్య. ఆరోగ్యము: వైద్య పరీక్షలో తగినట్టుగాయుండి, ఏ వ్యాధులు లేకుండ యుండవలెను. హోదా: అర్హులు 2-వ క్లాసు ఎయిర్ క్రాఫ్టుమన్‌గా తీసుకొనబడుదురు. తరువాత యాక్టింగు పార్టెంటు హోదాకు ప్రమోటు చెయ్యబడుదురు. శిక్షణ ప్రారంభమగుటతోడనే జీతము ఇయ్యబడును. జీతములు: యాక్టింగు పార్టెంటుకు నెలకు రు. 115 లు. ఫ్లయిట్ పార్టెంటుకు నెలకు రు. 130 లు. వారంట్ ఆఫీసరుకు నెలకు రు. 200 లు. సౌకర్యములు: సహాయక ఉద్యోగులందరకు భోజనము, దుస్తులు, బసకుచితము, వైద్యముచితము. రాయల్ ఇండియన్ వైమానికులకు ఇవ్వబడు ఇతరసౌకర్యములన్నియు ఇయ్యబడును.

దరఖాస్తు చేయు విధము

సమీపమ్లోని రిక్రూటింగు ఆఫీసులో అడుగుటగాని, వ్రాసి తెప్పించుకొనుటగాని చేయుడు. రిక్రూటింగు ఆఫీసుల పట్టిక ఇదియే:—

మద్రాసు : పురుసేట లైన్సు హంటర్‌రోడ్, పోస్టు.
బెంగుళూరు : కుబ్బాన్ రోడ్.
తిరుచునాపల్లి : మగుర రోడ్.
బెజవాడ : బందర్ రోడ్.
వేలూరు : 15 ఆఫీసర్సు లైన్సు.
మైసూరు : గాంధి స్క్వేర్.

AAA 1491

భోజన సంబారము



సుళువుగా [illegible] యిల్లాంద్రు [illegible] రుచికరంగా వుంచేటట్లు చేయడం రెట్లుగా అని ఆశ్చర్యపడుతున్నారు. ఈమధ్యగా పరిస్కరించుటకు, టిమ్సు తోటలోని బటాణీలు మొక్కలు, ప్రత్తి, చెరకు [illegible] తోడ్డినంది. మంచి వాసన, రుచి, విటమిన్లు కలిగి అవి భోజనమునకు మర్యాదలు చేకూర్చును.

ఇప్పుడే [illegible] టిమ్సు [illegible] తెలిసి, అవి మెలుకువగా పుచ్చుకోవలసి మీకు సూచించి.

TIMI

టిమ్సు

గుణము నిలవపరచబడినది.

టిమ్సు ప్రొడక్ట్సులిమిటెడ్

P. [illegible]

టిమ్సు రకాల్లో ఇతర ప్రొడక్టులు

అనాస రసము . అనాస ముక్కలు.... టొమెటోరసము టొమెటో కెట్‌చెప్.. టొమెటో పల్లికి మామిడిరసము.... మామిడి పచ్చటి . నిమ్మరసము కార్డియల్. లెమన్ స్క్వాష్.... ఆరంజి స్క్వాష్ ..స్ట్రాంగాడెన్ బఠాణీలు... మొర్కజొన్న పచ్చగింజలు బాంబూ మాట్సు (Bamboo Shoots) పూరగాయలు . జాడ్సు తెల్లోస్ .... మిరాయిడినుసులు, పిల్లీసాస్, పర్సెస్టర్ సైస్‌సాస్, వినెగార్, గవ్వాలయినులు కాస్టు టొమెటోలు

JWT (E) LTD

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ప్రకటన

1945 కృష్ణా పుష్కరం

1945-వ సం॥ జూలైనెలలో జరుగు పైవుత్సవసందర్భమున, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు, యుద్ధపరిస్థితులవలన స్పెషల్ ట్రెయినులను యేర్పాటు చేయుటకు వీలుగాదని తెలియజేయుటకు చింతించుచున్నారు. ఈ ఉత్సవసందర్భంలో రైలుచార్జీ - కన్‌సెషన్లుకూడా వుండవు.

అన్ని ట్రెయినులలో స్థలము పూర్తిగా నిండిపోయి యుండును కావున యీ పుష్కరమునకుగాను రైళ్లలో ప్రయాణము చేయ వలదని ప్రజలకు గట్టిగా హెచ్చరిక చేయబడినది.

మదరాసు.
16-7-1945.

టి. స్టీఫెన్‌సన్,
చీఫ్ కమర్షియల్ మేనేజరు.

సురజేముల్స్ వజ్రములు

313, ఎస్‌ప్లనేడ్, మదరాసు.